JESUS REDEEMS MINISTRIES

# యవ్వనస్తుల ప్రపంచం

మే 2024




# కాలమును సద్వినియోగించు!

నీకు లభించే ప్రతి ఒక్క అవకాశమును

సమయమును వేగంగా అమలుచేయడి!

# ప్రధాన ద్వారము వేగము!

మార్చ్ 26, 2024 వ రోజున Dali Cargo Ship పాతదైన కారణముచేత Maryland – Baltimoreలో గల పెద్ద Bridge అయినటువంటి Francis Scott Key Bridgeని గుద్దుకొని నేలకూలినది. మూడు Football Stadium స్థాయిలో ఉండే ఆ Container Vessel గుద్దుటతో ఆ Bridge కూలి నేలకొరిగినది.

ఆ పెద్ద Bridgeకి పైన పలు వాహనములు ప్రయాణించవలసియున్నది. ఇంత పెద్ద ఆపద జరిగినప్పటికి ప్రాణనష్టము లేకుండా Baltimoreలో గల ప్రజలు కాపాడబడ్డారు. Dali పడవలో గల 22 crew members మరియు Baltimoreలో గల అధికారులు మాత్రమే ఇందుకు కారణం. పడవ తనయొక్క అదుపును కోల్పోవుటను గ్రహించి crew members వెంటనే Baltimoreలో గల Authoritiesవద్ద చెప్పి, ఆ యొక్క Bridgeకు పైన వాహనములు ప్రయాణించుటను నివారించారు. సరైన సమయములో వచ్చిన సమాచారముల ద్వారా త్వరగా పనిచేసి చాలా ప్రజలయొక్క ప్రాణములను కాపాడారు. Maryland వంతెన విరిగి పడిపోయినప్పుడు కూడ, ప్రాణ నష్టం లేకుండా ప్రజలు కాపాడబడినది మిక్కిలి ఆశ్చర్యకరమైన విషయం.

నాకు ప్రియమైన యవ్వనస్థుడా! ఇదే విధంగా నీ జీవితములోను పలు సందర్భాలలో, ఒక విపత్తు వలె పాపము, సొమ్మసిల్లుట, కలత, క్రొత్త సవాళ్లు నిన్ను గుద్దుకొని నేలకొరుగునట్లు చేయునప్పుడు, నీవు బాధించబడకుండా ఉండవలెనంటే, నీకు చెప్పబడే సూచనలకు లోబడి దానిని త్వరగా నెరవేర్చవలెను. ఆ పడవలో ఉన్నటువంటి 22 ఉద్యోగస్థులయొక్క సూక్ష్మమైన సమాచారమును దరిలోనున్న అధికారులు విని త్వరగా నెరవేర్చినదానివలే పరిశుద్ధాత్ముడు నీకు ఎప్పటికప్పుడు చెప్పే సూచనలను చెవియొగ్గి విని, ఆలస్యముచేయక వెంటనే లోబడి చేయునప్పుడు నీ జీవితములో,

- నీ బలమైనటువంటి పరిశుద్ధత
- నీ శ్వాసయైనటువంటి విశ్వాసము
- నీ ఆయుధమైనటువంటి ప్రార్థన
- నీ నిధియైనటువంటి లేఖన ధ్యానము

వీటన్నింటిని కాపాడుకొనుటకు అవుతుంది. వాటిని రోజురోజుకు మెరుగుపరచి, ఎరువువేసి ప్రాణమునిచ్చి, ఒక ఉజ్జీవ వీరునిగా ఉండుటకవుతుంది.



యవ్వనస్థుడా! నీకు అందే ప్రతి ఒక్క అవకాశమును వదులుకోవద్దు!

యవ్వన కుమార్తె! నీకు అందే ప్రతిఒక్క అవకాశమును సద్వినియోగపరచు!

కారణం, ఈ రోజులు మోసకరమైనవి, నీవు బలమునొంది లేచి ఎగురుటకు సిద్ధపడు!

"ప్రభువు ఈ అంత్యకాల ఉజ్జీవములో నమ్ముట నిన్ను ఒక్కడిని మాత్రమే".

క్రీస్తు పరిచర్యలో
మోహన్ సి. లాజరస్



# చిప్పలో ముత్యం



## ఎపఫ్రా

**ప్రియమైన యవ్వనస్థులారా, చిప్పలో ముత్యం అనబడే శీర్షికలో మిమ్మల్ని కలుసుకొనుట మిక్కిలి సంతోషం. ఈ శీర్షికలో మిమ్మల్ని కలుసుకొనుట మిక్కిలి సంతోషం. ఈ శీర్షికలో ఈ నెల మనము చూడబోయే దేవుని మనుష్యుడు ఎపఫ్రా.**

మనము ఫిలిప్పీయుల పత్రికను చూసినట్లయితే ఎపఫ్రాతాతో బాటు ఈ ఎపఫ్రాతాను చేర్చి గందరగోళము కాకూడదు. ఇద్దరు వేరే వేరే వ్యక్తులు. ఎవరు ఈ ఎపఫ్రా? అన్నటువంటి ప్రశ్న అనేకులకు వచ్చును. కొలొస్సయులకు వ్రాసిన పత్రిక వ్రాయబడిన కాలములో అపోస్తలుడైన పౌలుతో ఈ ఎపఫ్రా చెరశాలలో ఉన్నారు. ఆసియా యొక్క కొనలో ఉండే ల్యాకస్ నడీబొడ్డులో క్రైస్తవ సంఘములు ఉండిన మూడు స్థలములలో ఒకటైనటువంటి కొలొస్సయులలోనుండి వచ్చినవారు ఈ ఎపఫ్రా.

అపొస్తలుడైనటువంటి పౌలు ఎపఫ్రాను పరిచయము చేసేటప్పుడు ఎపఫ్రా క్రీస్తుయొక్క నిజమైనటువంటి సేవకుడు అని పొందుపరచుచున్నాడు (కొలొస్సయులకు 1:7). ఎపఫ్రా ఎల్లప్పుడు ప్రార్థించేవానిగా ఉన్నారు. ప్రార్థనలో పోరాడే ఒక ప్రార్థన వీరునిగా ఉన్నారు. చెరశాలలో ప్రజలకొరకు పోరాడి ప్రార్థించే జయ వీరుడు.



ఎపఫ్రా కొలొసయ్యులకు, లవొదికయులకు మరియు హియెరా పొలియులకు దేవునికి చిత్తమైనవి అన్నింటిలోను సిద్ధహస్తుడని మిక్కిలి జాగ్రత్తపరునిగా ఉన్నారు అని అపోస్తలుడైన పౌలు ఇతనిని గురించి సాక్ష్యమిచ్చుచున్నాడు (కొలొస్స. 4:12, 13). పౌలుతో పాటు రోమాలో ఖైదిగా ఉండినను తనయొక్క గురువులాగానే ప్రజలను గురించి ఆలోచించి వారికొరకు నిజాయితిగా ప్రార్థించినవారు ఈ ఎపఫ్రా.

ఎపఫ్రా అంటే ప్రార్థించి పోరాడే నిజాయితిగల క్రైస్తవుడు. తన యొక్క అన్ని పరిస్థితుల మధ్యలోను వేరొకరికొరకు ప్రార్థించినవారు. ప్రజలను గురించి క్రీస్తులో ఆలోచించుచుండిన దేవుని మనిషి. వీటిని గురించి క్లుప్తంగా చెప్పాలంటే ప్రియమైనవాడు (కొలొస్స 1:7), తోటిదాసుడు (కొలొస్స 1:7), నమ్మకమైనవాడు (కొలొస్స. 1:8), తెలిపినవాడు (కొలొస్స 1:7), వందనములు చెప్పువాడు (కొలొస్స. 4:12), మంచి సంబంధం కలిగినవాడు (కొలొస్స. 4:12), ఎపఫ్రా ప్రార్థించేవాడు (కొలొస్స. 4:12), మన యొక్క పరిస్థితులను ఎలాగుండినను ప్రార్థనలో పోరాడవలెను అన్నదానిని దేవుని యొక్క చిత్తము చొప్పున, దానిని మనమ ఎపఫ్రా వద్ద తెలుసుకొనవలెను.



# చక్కగా నడుపుచున్నాడు!



**పెద్దల ఇష్టముచొప్పున వైద్యురాలిని కావలెనన్నటువంటి ఆశతో బాగ చదివి 10వ తరగతిలో మంచి మార్కులు సాధించి విజయమును పొందుకొనిన సహోదరి ఆగ్నస్, తనయొక్క కలయైనటువంటి వైద్య చదువును చదివి వైద్యురాలు అయ్యిందా అన్నదానిని వారివద్దనే అడుగుదాం రండి...**









**Interviewer:** హాయ్ ఆగ్నస్... ఈ interview ద్వారా యేసు విడిపించుచున్నాడు యవ్వనస్థుల ప్రపంచం పాఠకులకు మిమ్మల్ని పరిచయం చేయుటలో మిక్కిలి సంతోషించుచున్నాము. మిమ్మల్ని గురించి మీరు దాటుకొని వచ్చిన బాటలను గురించి తెలుసుకొనుటకు మేము మా పాఠకులు మిక్కిలి ఆసక్తితో ఉన్నాము.

**ఆగ్నస్:** yes... నేను కూడ చాలా ఆసక్తిగా ఉన్నాను. అడగండి అక్కా నేను చెప్తాను.

**Interviewer:** సరే. ఆగ్నస్ మీ యొక్క కుటుంబము మరియు మీ యొక్క చిన్ననాటి ప్రాయము గురించి చెప్పండి?

**ఆగ్నస్:** నేను తూతుకుడి జిల్లా సాయర్పురములో ఒక క్రైస్తవ కుటుంబములో శ్రీకపిలన్, శ్రీమతి హేలన్ దంపతులకు మొదటి కుమార్తెగా పుట్టి క్రైస్తవ ఆచారము చొప్పున పెంచబడ్డాను. నాకు ఒక తమ్ముడు ఉన్నాడు. చిన్న వయస్సునుంచే నా కన్నవారు ఆలయ విషయములో నన్ను ఉత్సాహపరచారు అన్ని కార్యక్రమములలోను కలుసుకునేదానిని.

కాని వ్యక్తిగతంగా నాకు యేసుకు ఎటువంటి సంబంధం లేదు. నా కన్నవారు నన్ను వైద్యురాలిగా చేయవలెనని చిన్నవయస్సులోనే చెప్పి చెప్పి పెంచినందువలన నేను కూడ వైద్యురాలిగా కావలెనని కలతో చదివాను.

**Interviewer:** సరి మీకు మీ కన్నవారికి మీరు వైద్యురాలిగా కావలెనన్నటువంటి కోరికి ఎలా కలిగింది?

**ఆగ్నస్:** మదర్ థెరీసా గుర్తుగా ఆమె యొక్క మారుపేరైన ఆగ్నస్ అనబడే పేరును నా కన్నవారు నాకు పెట్టారు. అదిమాత్రమే కాదు నేను పుట్టినప్పుడు ఆగ్నస్ అని ఒక వైద్యులు ఆ ఆసుపత్రిలో ఉండినందువలన, వారి వలె నేను కూడ వైద్యురాలిగా కావలెనని నా యొక్క కన్నవారు కోరుకొని ఆ పేరును పెట్టారు. నాకు సామాజిక సేవ చేయుటలో చాలా ఇష్టం ఉండేది.

**Interviewer:** సరే, మీ కన్నవారియొక్క కోరికను తెలుసుకొని చదివి వారి యొక్క కోరికను తీర్చారా?

**ఆగ్నస్:** 10వ తరగతి చదివేటప్పుడు 450/500 మార్కు తీసినట్లయితే చాలు అన్నటువంటి మనస్సుతో చదివాను. దాని ప్రకారంగానే 450 మార్కులను (90%) తీసుకొని విజయమును పొందుకొన్నాను. Maths biology గ్రూప్ తీసుకొని తిరునల్వేలిలో గల ఒక పాఠశాలలో వసతిగృహములో ఉండి చదివాను. కొద్ది రోజులలో బలహీనపడుటకు ప్రారంభించాను. 11వ తరగతి మధ్యలోనే మా ఊరిలో గల పాఠశాలలో చేరి చదువుటకు ప్రారంభించాను. మాటిమాటికి బలహీనపరచబడినందువలన సక్రమముగా పాఠశాలకు వెళ్లి చదవలేని పరిస్థితి కలిగినది. ఎలాగో 11వ తరగతిని చదివాను. 12వ తరగతి చదువుచున్నటువంటి రోజులలో, ఒక రోజు నా యొక్క కలను ఎలా నెరవేర్చుట అని ఆలోచించుకొనుచున్నప్పుడు, నాలుమావడిలో ప్రతినెల యవ్వనస్థులకొరకు సినర్జియ అనబడే నెలవారి కూడిక జరుపబడుచున్నది అని చెప్పారు. నేను కూడ నా యొక్క స్నేహితులు అందులో పాల్గొన్నప్పుడు. అది నాకు కొంచెం వ్యత్యాసముగా ఉండినది. ప్రతి నెల వరుసగా అందులో కలుసుకొనుటకు ప్రారంభించాము.

**Interviewer:** సూపర్... అలాగైతే.... మీరు యేసుని అంగీకరించారా?

**ఆగ్నస్:** నేను 10వ తరగతి చదువుచున్నప్పుడే ప్రభువు మీద నాకు ఎనలేని ప్రేమ కలిగినది. దాని తరువాత కొంచెం కొంచెముగా ప్రభువును వెదకుటకు ప్రారంభించాను. 12వ తరగతి చదువుచున్నప్పుడు (సినర్జియాలో కలుసుకున్న తరువాత) ఆత్మీయ జీవితములో మార్పు కలుగుటకు ప్రారంభించింది. యేసు విడిపించుచున్నాడు యవ్వనస్థుల ప్రపంచంలో కలిసి స్వయంగా పరిచర్యలను చేయుటకు ప్రారంభించాను. ప్రభువులో గల సంబంధములో ఎదుగుటకు ప్రారంభించాను. ప్రతినెల నా స్నేహితులను ఒక వాహనము ద్వారా తీసుకొని వచ్చేదానిని.

**Interviewer:** సరే... యేసు కొరకు పరిచర్య చేయుటకు ప్రారంభించారు... మీరు కోరుకున్న వైద్య చదువును చదివారా?

**ఆగ్నస్:** చెప్తాను... 12వ తరగతిలో నా ద్వారా పాఠశాలకు సక్రమముగా వెళ్లి పాఠములను సరిగా చదవలేకపోయాను, 'ఎలా పరీక్షవ్రాసి డాక్టరుకు చదువుటకు అవుతుంది' అని కలతతో నిలబడినప్పుడు, ఒక అక్కా యొక్క సాక్షి నాకు విశ్వాసమును ఇచ్చినది. ఆ విశ్వాసముతో ప్రార్థించి పరీక్షవ్రాసాను. పరీక్ష ఫలితములను విడుదల చేసినప్పుడు, 68% మార్కులు సాధించి విజయమును పొందుకొన్నాను తప్ప నా యొక్క కలయైనటువంటి డాక్టరు చదువును కొనసాగించుటకు వీలుకాలేదు. అయితే నేను సొమ్మసిల్లి పోలేదు. నా కన్నవారు నన్ను ఉత్సాహపరచి చదువును కొనసాగింపజేశారు.

**Interviewer:** ఓకే... డాక్టర్ కలను పొందుకొనుటకు కాలేదు... తరువాత ఏమి చేశారు?

**ఆగ్నస్:** నా యొక్క అక్కగారి సలహా చొప్పున B.Sc Mathematics తీసుకున్నాను. నా గణితము బొత్తిగా రానేరాదు. ఎలాగైన నేర్చుకొందాము అని తలంచాను. నా ఒక professవద్ద స్పెషల్ ట్యూషన్ కొరకు వెళ్లాను. ఎవరు నేర్పించిన నేర్చుకొనుట నాకు మిక్కిలి కష్టతరమైనదిగా ఉండినది. కళాశాలకు వెళ్లినప్పుడు పరిచర్య కూడ చేశాను. మొదటి సెమిష్టర్ ముగించి రిసల్ట్ వచ్చింది. అందులోను ఒక పాఠము ఓటమి పాలయ్యాను. ఆ రోజు నాకు కలాశాలలో జరిగిన programలో 'జయిస్తాను నేను జయిస్తాను' అనబడే పాటకు నేను choreo చేయవలసియున్నది. 'ఒక పాఠం ఓటమి పాలయిన నేను







ఎలా జయిస్తాను అని పాడుటకు అవుతుంది'. అయినా, 'అంతా మంచికే, యేసు మహిమపరచబడవలెను arrearను తదుపరి పరీక్షలో వ్రాసి విజయము పొందుకొనవచ్చును' అని ఆ choroను చేశాను. వరుసగా అన్ని సెమిస్టరులోను ఏదో ఒక పాఠము arrearవస్తూనే ఉండినది. చివరి సెమిస్టరులో achievers మీటింగులో కలుసుకొన్నప్పుడు, 'నిన్ను విజయము పొందుకొనజేసెదను' అన్నటువంటి వాగ్దానమును విన్నవెంటనే, నేను ఈ సంవత్సరము UG చదువుతాను అన్నటువంటి విశ్వాసముతో పరీక్షవ్రాసాను. ఫలితములు వచ్చినప్పుడు అందులోను ఒక పాఠము arrear వచ్చినది. ఏమి చేసేది అని తెలియలేదు. అప్పుడు ఒకటి revaluationకు పంపుదాం. లేదా speed Exam రాస్తాను అని 2 options నాకు ఉండినది. నేను speed exam వ్రాసెదానికి నిర్ణయించుకొని, యూనివర్సిటీకి వెళ్లి పరీక్షవ్రాసి first classలో విజయమును పొందుకొని నా UG Degreeను చదువుటకు దేవుడు కృపను దయచేశారు.

**Interviewer:** ఓటమికి పైన ఓటమి పొందిన మీరు పోరాడి UG చదివారు... తరువాత ఏమి చేసారు?

**ఆగ్నస్:** దీనికి తరువాత బి.ఎడ్ చదివాను. అందులోను ప్రభువు మంచి విజయమును అనుగ్రహించారు. పరిచర్యలో ఇంకా ఎదుగుటకు ప్రారంభించాను. బి.ఎడ్ చదివిన తరువాత, M.Sc Psychology తీసుకొని చదివి అందులోను మంచి ఒక విజయమును దేవుడు అనుగ్రహించారు. ఏ యూనివర్సిటీలో అయితే arrear exam వ్రాసానో, అదే యూనివర్సిటీలో best student award తీసుకొనుటకు దేవుడు కృపను అనుగ్రహించారు. నేను ఇప్పుడు Counseling Psychologistగా ఉన్నాను.

**Interviewer:** సూపర్... వైద్యురాలిగా కావలెనని అనుకున్న మీరు ఇప్పుడు Psychologistగా ఉండుటను మీరు ఎలా చూస్తున్నారు?

**ఆగ్నస్:** నాకు ఇంకా ఆశ్చర్యమును ఇచ్చేది ఏమిటంటే, 2017 సంవత్సరము 2018లో జరిగిన సైన్య శిబిరములో ఒక భాగములో "మీకు ఇష్టమైన పరిచర్యను ఎంచుకొనండి" అని చెప్పి బృందముగా విభజించారు. అందులో నేను సరదాగా cfounseling పరిచర్యను ఎంచుకొని ఆ రోజే శిక్షణను కూడ తీసుకున్నాను. అది ఈ రోజు నెరవేరినది. నేను వైద్యురాలిగా కావలెనని అన్నది నా యొక్క కోరికే తప్ప దేవుని యొక్క చిత్తము కాదు అని నాకు ప్రారంభములో తెలియలేదు. కాని ప్రభువు నన్ను ఈ పరిచర్యకొరకు తెలుసుకొని పిలిచి, నేను అనుకోని బాటలో నడిపించినప్పుడు నేను నా యొక్క పిలుపును తెలుసుకున్నాను.

నేడు ప్రభువు నన్ను అనేక పాఠశాలలు, కళాశాలలలో సలహాను ఇచ్చుటకు సహకరించుచున్నారు. ఇండియా మాత్రమే కాదు abroadలో ఉండికూడ అనేక clientsలను ఇచ్చియున్నారు. నేడు నేను నా యొక్క ఉద్యోగమును పరిచర్యను మిక్కిలి సంతృప్తితో చేయుచున్నాను.

**Interviewer:** అద్భుతం... దేవుని వద్ద ప్రేమ చూపించేవారికి సమస్తము మేలుకొరకే ఉండును. ఓకే.,.. ఆగ్నస్ యవ్వనస్థులకు ఏమి చెప్పగోరుచున్నారు?

**ఆగ్నస్:** ఎందుకు మన జీవితములో ఓటమి కలుగుచున్నది అని మీరు ఆలోచించవచ్చును. ఓటమి కలుగుచున్నదంటే ప్రభువు మనలను రూపొందించి ఉపయోగించబోవుచున్నాడు అన్నదానిని తెలుసుకొనవలెను. Psychologyకి maths చదివియుండవలెను అన్నదానిని దేవుడు ఎరిగియుండినందువల్లనే నాకు నచ్చని maths పాఠమును చదివించారు అన్నదానిని దాని తరువాత నేను తెలుసుకున్నాను. నేడు మీరు కూడ ఇటువంటి పరిస్థితిలో ఉన్నారా? ప్రభువు వద్ద మిమ్మల్ని అప్పగించుకొనండి! ఆయన యొక్క మార్గములు ఆలోచనలు ఆశ్చర్యకరమైయున్నవి. మీరు గ్రహింపలేని కార్యములను మీ జీవితములో ఆయన ఖచ్చితముగా చేయును.

ప్రియమైన యవ్వనస్థులారా! వైద్యురాలిని కావలెనని అని తలంచి సహోదరి ఆగ్నస్‌ను దేవుడు తమయొక్క శాశ్వతమైన నిర్ణయముచొప్పున సలహాలిచ్చే సేవకురాలిగా మార్చి వారియొక్క జీవితములో తమయొక్క చిత్తమును పరిపూర్ణముగా నెరవేర్చి హెచ్చించియున్నారు. నీ యొక్క తలంపులు నా తలంపులు కావు అని చెప్పిన దేవుడు మిమ్మల్ని తమయొక్క చిత్తముచొప్పున చక్కగా నడిపించుకొనివెళ్లును. ఆయన శబ్దము విని ఆయన చిత్తముచొప్పున మిమ్ములను అప్పగించుకొనండి.

# మాతృ దినోత్సవం

# HAPPY Mother's Day May 12

ప్రపంచములో వేరే వేరే రోజులలో మాతృదినోత్సవం జరుపబడుచున్నది. ఇండియాలో మే రెండవ శనివారము మాతృదినోత్సవ రోజుగా జరుపుకొనుచున్నాము. ఈ సంవత్సరం మే 12వ తేదీన మాతృదినోత్సవముగా జరుగబోవుచున్నది. మన యొక్క ప్రేమను కృతజ్ఞతను మన అమ్మకు తెలియజేయవలెను అనుటకొరకే మాత్రిదినోత్సవం జరుపబడుచున్నది.

## మీ అమ్మగారి వద్ద కృతజ్ఞతలును, ప్రేమను తెలియజేయండి...

### నచ్చిన ఆహారమును వండి ఇవ్వండి:

మీ యొక్క అమ్మగారికి ఆహారమును మీరే వండి, వారికి తినిపించడము మీరు తల్లిమీద ఎంత బాధ్యత చూపించుచున్నారు అన్నదానిని చూపిస్తుంది. మీకు వండే దానికి తెలియలేదంటే హోటళులో ఆర్డర్ చేసి తీసి ఇచ్చి తినిపించవచ్చును.

### విహారయాత్రకు తీసుకెళ్లవచ్చును:

ఈ ముఖ్యమైన రోజును జరుపుకొనుటకు కుటుంబముతో విహారయాత్రకు వెళ్లవచ్చును. లేదా అమ్మ కోరుకునే విధంగా లేదా వారి కన్నవారు లేదా స్నేహితులతో సమయమును ఖర్చుచేయుటకు తీసుకొని వెళ్ళవచ్చును. లేదా వారు చూచుటకు కోరుకునే స్థలమునకు తీసుకొని వెళ్లుటకు ప్రణాళికను సిద్ధపరచండి.

### చేతితో వ్రాయబడిన కాగితములు ఇవ్వవచ్చును:

మీ అమ్మగారిని మీరు ఎంతగా ప్రేమించుచున్నారు అన్నదానిని తెలియజేయడానికి ఇది ఒక చక్కనైన మార్గమవుతుంది. మీరు వారిమీద ఎంత మర్యాద మరియు ప్రేమ ఉంచుకొనియున్నారు అన్నదానిని ఒక కాగితము మీద వ్రాయండి. ఈ బహుమతిని చాలా సంవత్సరములయినను నిధిలాగ ఉంచుకొనియుంటారు.

### షాపింగ్‌కు తీసుకొని వెళ్లవచ్చును:

షాపింగ్ చేయుటకు కోరుచున్నారు అంటే, వారిని తీసుకొని వెళ్లి వారికి ఇష్టమైన వస్తువులను వారికి తీసి ఇవ్వండి. ధర తక్కువ వస్తువైనను తల్లి మనస్సు సంతోషపడును.



### మిఠాయిలు తీసి ఇవ్వవచ్చును:

మీ అమ్మగారికి మిఠాయిలు ఇష్టం అంటే, వారు ఇష్టపడి తినే తియ్యనైన వస్తువులను తినిపించి సంతోషపరచవచ్చును.

ప్రియమైన యవ్వనస్థులారా! తల్లిదండ్రులను సన్మానింపుము (మత్తయి. 19:19) అన్నటువంటి వాక్యమును బట్టి ఈ మాతృ దినోత్సవం మీ అమ్మగారిని సన్మానించుటకు ఒక అవకాశము. ఆ రోజు మీ అమ్మగారు ఇష్టపడే విషయములను చేసి వారిని సంతోషపరచండి. ఆ రోజు మాత్రం ప్రేమను చూపించి అలాగే వదిలివేయకుండా ప్రతిరోజు వారివారి తల్లికి చేయవలసిన బాధ్యతలను చేయునప్పుడు ప్రభువు మిమ్మల్ని సన్మానించును.

# మధురమైన వివాహం!

**నేను M.A. final year చదువుచున్నాను. చదువు ముగిసినవెంటనే వివాహము చేయవలెనని నా తల్లిదండ్రులు నన్ను బలవంతము చేయుచున్నారు. నాకు వివాహము అన్న వెంటనే చాలా భయముగా ఉన్నది. Because I am introvert, ఆ lifeలో enterఅగుటకు ఇష్టములేదు, భయముగా ఉన్నది. Please ఈ భయమునుంచి బయటికి వచ్చుటకు సహాయము చెయ్యండి. – రేఖా, తిరుప్పూర్.**




ప్రియమైన సహోదరి రేఖా, మీ యొక్క భయము చాలా common అయిన ఒకటి. మీ లాగ College ముగించే అందరు అమ్మాయిలు అందరికి కలిగే భయమే ఇది. కన్నవారికి వారి యొక్క బాధ్యత ముఖ్యం. కాబట్టి వివాహమునకు సిద్ధపరచుచున్నారు. కన్నవారి వద్ద ప్రేమగా మాట్లాడి చూడండి, వారు అంగీకరించలేదంటే, ఎలా వివాహమునకు మిమ్మల్ని సిద్ధపరచాలి అని ముందుగా ఆలోచిస్తారు.

వివాహము అనగానే ఒక క్రొత్త జీవితము, క్రొత్త వ్యక్తి, క్రొత్త స్థలం, క్రొత్త బాధ్యత అని చాలా క్రొత్త విషయాలను, క్రొత్త సవాళ్లను ఎదుర్కొనే రోజులు అని కూడ ఆలోచించవచ్చు.

మీరు భయపడవలసిన అవసరములేదు. కాని మీరు మిమ్మల్ని సిద్ధపరచుకొని, అర్హత కలిగించుకొనునప్పుడు, ఈ కుటుంబ జీవితమైనది మధురముగాను, సంతోషముగాను మారును.

చదువు కొరకైన తెలివిని, జ్ఞానమును ఇచ్చే దేవుడు మాత్రమే కాదు, ఆయన ఒక ఇంటిని నిర్మించే బుద్ధికలిగిన స్త్రీకి జ్ఞానమును ఇచ్చువాడు, ఆయన మీకు క్రొత్త కుటుంబమును నడిపించుటకును, దానిని బాగ పరామర్శించే బాధ్యతకలిగిన మహిళగా వర్ధిల్లుటకును సహాయము చేయును.

మీరు Introvertగా ఉండవచ్చును, ఖచ్చితముగా మీ భర్త Extrovertగానే ఉంటారు. మీ వద్ద Positiveగా ఉండే విషయము ఆయనవద్ద Negativeగా ఉండవచ్చును. అదే విధంగా మీ వద్ద Negative గ ఉండే విషయం అతనివద్ద Positive గ ఉంటుంది.



## మధురమైన కుటుంబముగా మీ యొక్క క్రొత్త కుటుంబము స్థిరపరచబడుటకు ఏమి చేద్దాం?

**Acceptance (అంగీకరించుట)**
ఉండే విధముగా మీ యొక్క కుటుంబ జీవితమును అంగీకరించుటకు ప్రయత్నించండి. (మా ఇంట్లో ఇలాగే చేస్తాము, మా నాన్న ఇలాగే చేస్తారు అని మాట్లాడుటను తప్పించాలి).

**Accommodate (కలిసిపోవుట)**
మీరు సంపన్న కుటుంబములో జీవించియుండవచ్చును. భర్త ఇంట్లో వసతుల సౌకర్యములు తక్కువగా ఉండినట్లయితే, అందులోనే adjust చేసుకొని సంతోషముగా జీవించుటకు Try చేయ్యండి.

**Avoid Blaming (లోపాలను వెదకుటను తప్పించాలి)**
ఒకరి మీద ఒకరు లోపాలను చెప్పుటను, నిందలను వేయుటను తగ్గించుకొనుట మంచిది. తప్పును అంగీకరించి, వెంటనే Sorry అడుగుట, బంధాలను వికసించజేయుటతోపాటు, అందముగా ఎదుగునట్లు చేయును.

**Compliment often (తరచుగా ప్రశంసించండి)**
ఎటువంటి మంచి పనిని పొగడండి, ఉత్సాహపరచుటకును ప్రయత్నించండి. వివాహ బంధములో, Complimenting with words are more powerful than gifts (బహుమతులకన్నా మాటలద్వారా ప్రశంసించుట శక్తికలిగినది).

**Don't Damage**

ఎన్నటికి మీ యొక్క Partnerను ఎవరి ముందరను వదులుకొనుటయో, వారిని అవహేళనగా మాట్లాడుటయో, అవమానించుటయో చేయకూడదు. This will ruin the marriage (ఇది వివాహ జీవితమును దెబ్బతీయును).

ఇలా పలు విషయములను ప్రత్యేకముగా చేయుటకు, నేటినుంచే ప్రయత్నించండి.

ఇంతవరకు మీ యొక్క తల్లిదండ్రులకు ఒక ప్రత్యేక కుమార్తెగా ఉండిన మీరు, ఇక ఒక మంచి భార్యగా, తరువాత తల్లిగా, తరువాత కుటుంబ యజమానురాలు అని పలు పెద్ద బాధ్యతలను చక్కగా చేయుటకు దేవునియొక్క కృప, సహాయము అవసరము. ప్రార్థనతో అమలుచేయండి. యేసు సహాయము చేయును.

**భయము వద్దు, కుటుంబ ప్రయాణమును ధైర్యముగా ప్రారంభించుటకు శుభాకాంక్షలు.**



# రంగు అడ్డంకి కాదు!!

**నేను ఎందుకు గుండుగా ఉన్నాను? నేను ఎందుకు నల్లగా ఉన్నాను? నేను ఇలా ఉన్నందువలన దిగులుచెందుటలేదు. కాని నేను ఇలా ఉన్నాను అని ఈ ప్రపంచం నన్ను దిగులుపడునట్లు చేయుచున్నది. నేను ఏమి చేసేది?**
**– రామలక్ష్మి, తిరువళ్ళూరు.**

రామలక్ష్మి, మీరు చెప్పేది మిక్కిలి నిజము. మనమే మనయొక్క సమస్యను తలంచుకోకపోయిన ఈ ప్రపంచ దానిని గురించి విమర్శించి మనలను కలతకు లోనగునట్లు చేయును.



కాని హృదయములో తప్పుడు విషయము. నలుపు అసహ్యకరము అనునది మన సమాజములోని ఉద్దేశము. అందువలన 'నల్లగా జన్మించిన నేను జీవించనే కూడదు' అంటే. Africaలో ఉండేవారు ఎక్కడికి వెళ్తారు. ఇంకా నల్లగా ఉండేవారు అందము లేదు అనుట కూడ తప్పు. నలుపు కూడ ఒక అందమైన రంగే.

లోకము నన్ను ఎలా చూచుచున్నది అన్నదానికన్నా నన్ను నేను ఎలా చూచుకొనుచున్నాను అన్నదే మిక్కిలి ముఖ్యం. ఇంకా వారియొక్క గణాంకము, సామర్థ్యము తగ్గించుటకో, నశించుటకో కాదు. కాని నేను నన్ను గురించి తగ్గింపుగా, చులకనగా తలంచుకొనునప్పుడే, నా యొక్క పతనం ప్రారంభమగుచున్నది. కాబట్టి రామలక్ష్మి, మనస్సులో బాధను, మనస్సు దెబ్బతినే మాటను రోజు లోపలికి తీసుకొని నెమరువేయకండి. అవి తరుమబడవలసినవి, విసిరి వేయవలసినవి.

లోకము మీ యొక్క బాహ్యరూపమును గురించి ఏమైనను మాట్లాడవచ్చును. కాని మిమ్ములను సృజించిన ప్రియమైన దేవుడు మిమ్మల్ని తమయొక్క రూపము చొప్పునే అందముగా సృజించియున్నారు అని లేఖనము చెప్పుచున్నది. మీరు భ్రమించిపోయే విధముగా అతిశయము కలుగుచున్నవి (కీర్తనలు 139:4).

కాబట్టి రామలక్ష్మి, లోకము మిమ్ములను గూర్చి ఏమి చెప్పుచున్నది తలంచి మనస్సు తొట్రుపడకుండా మిమ్ములను సృజించిన దేవుడు మిమ్ములను గురించి ఏమి చెప్పుచున్నాడు అని చూడండి. మీరు సాధించుటకు, జీవితములో అభివృద్ధి చెందుటకు రంగో అందమో ఒక అడ్డంకి కాదు. అడ్డంకులను దాటి వెళ్లండి, పడవకూడా లోతట్టుకు వెళ్ళినట్లయితే వల నిండునట్లు చేపలు పట్టుటకు అవుతుంది. లోకము చెప్పు మాటలను విని, దరిమీదనే నిద్రపోకండి! దాటుకొని వెళ్లండి! బంగారమును సాధించండి. విజయ ప్రయాణం ప్రారంభించండి!!



# కాలమును సద్వినియోగించు!

మే నెల వచ్చిందంటేనే అందరి మనస్సులో సెలవురోజులలో ఏమి చేసేది? ఎక్కడికి వెళ్లేది? అని ఆలోచనలు చాలా వచ్చినను, వేసవి కాలములో పర్యాటక ప్రాంతములు నిండుకొనుచున్నదానిని తప్పించలేము. పండుగ ఒకవైపు ఉండినను, ఈ వేసవి కాలమును ఎలా సద్వినియోగము చేసుకొనవలెను అన్నదే ముఖ్యం. సమయమును సక్రమముగా సద్విని చేసుకొనకుండా జీవించినట్లయితే కన్నీరు వదలవలసిన పరిస్థితి వచ్చును. మన యొక్క జీవితములో డబ్బును వృధా చేసినట్లయితే కూడ తిరిగి పొందుకొనవచ్చును. సమయమును వృధా చేసినట్లయితే తిరిగి పొందుకొనలేము. "వంతెన దాటిన వరద ఏడ్చినను రాదు" అన్నదాని వలె, ఖర్చు చేసిన రోజులు తిరిగి రానే రాదు అన్నదానిని మనస్సులో ఉంచుకొని మనము కార్యాచరణ చేయవలెను.

నేడు మన చేతిలో ఉండే చరవాణి సామాజిక మాధ్యమాలు సమయమును వృద్ధా చేయుటమాత్రమే కాదు, మనలను పాపములోను బానిసత్వములోను త్రోసివేసి మనయొక్క సమయమును వృద్ధాచేయుచున్నవి. సమయమును వృద్ధాచేసి పాపములో పడిన దావీదును గురించి లేఖనము మనలను హెచ్చరించుచున్నది. "వసంతకాలమున రాజులు యుద్ధమునకు బయలుదేరు సమయమున దావీదు యోవాబును అతనివారిని ఇశ్రాయేలీయులనందరిని పంపగా వారు అమ్మోనీయులను సంహరించి రబ్బా పట్టణమును ముట్టడివేసిరి; అయితే దావీదు యెరూషలేమునందు నిలిచెను" (2 సమూయేలు 11:1). దావీదు సమయమును సక్రమముగా ఉపయోగించుకొనలేదు. యుద్ధ రంగమందు తన యొక్క సమయమును ఖర్చుచేయవలసిన దావీదు దానిని చేయకుండా వదిలివేసినందువలన కాముకత్వములో పడిపోయి పాపమునకు పైన పాపము చేసి దేవుని దుఃఖపరచాడు. కాలమును నిదానించి సద్వినియోగము చేసికొనియుండినట్లయితే, ఇటువంటి మోసమైన పాపములో దావీదు పడిపోవుటకు అవకాశము లేకుండా ఉండేది.



మనలో అనేకులు కాలమును సమయమును తెలుసుకొని సద్వినియోగము చేసుకొనుటకును. కాలము సమయము ఎవరి కోసము వేచియుండదు. "వెదకుటకు పోగొట్టుకొనుటకు, దాచుకొనుటకు పారవేయుటకు;" (ప్రసంగి 3:6). కాబట్టి మీకు ఉండే కాలమును సరైన పద్ధతిలో ఉపయోగించుకొనండి. ఈ వేసవి సెలవులో చరవాణిలోను, సామాజిక మాధ్యమాలతోను సమయమును వ్యర్థాచేయకుండ చక్కగా ప్రణాళికను సిద్ధముచేసుకొని సమయమును సద్వినియోగము చేసుకొనుటకు ప్రారంభించండి. మీ యొక్క సమయమును ఇంకొకరు వారియొక్క స్వార్థముకొరకు వినియోగించు కొనుటకొరకు ఎన్నటికి అనుమతించకండి. మీ సమయమును మీ కొరకే కాని, ఇంకొకరికొరకు కోల్పోకండి. మీ సమయమును మీ యొక్క లక్ష్యములను చేరుట కొరకైన ప్రయత్నముకొరకు ఖర్చుచేయండి. ఒక వేళ పెద్ద చదువులకొరకు లేదా ఉద్యోగము కొరకు వేచియుండినట్లయితే, తరువాత ఏమి చేద్దాం అని ఆలోచించి పనిచేయండి. దేనిని రేపటికి చేద్దాం అని త్రోసివేయకుండా ప్రస్తుతం ఉండే కాలం మాత్రమే మీది అన్నటువంటిదానిని తెలుసుకొనండి.

అపోస్తలుడైన పౌలు ఆయన యొక్క జీవితములో కాలము యొక్క గొప్పదనమును గురించి తెలుసుకొని పనిచేసినందువలన అనేకమైన పట్టణములను మరియు గ్రామములలో, "వెంటనే సమాజమందిరములలో – యేసే దేవుని కుమారుడని ఆయనను గూర్చి ప్రకటించుచు వచ్చెను" (అపోస్త 9:20). ఇది మాత్రమే కాకుండ ఇతనియొక్క 45 సంవత్సరము మొదలుకొని 57 వయస్సు వరకైన కాలములు మిక్కిలి ముఖ్యమైనదిగాను. ఈ కాలములో మూడు మిషనరీ ప్రయాణములను చేసి క్రీస్తుని మహిమపరచారు. వీటన్నిటికి పైగా క్రొత్త నిబంధనలో 27 పుస్తకములలో 14 పత్రికలు వ్రాసి దేవుడు ఆయనకు ఇచ్చిన సమయమును సక్రమము ఉపయోగించారు. తనయొక్క పరిచర్య రోజులంతా సమయమును నిదానించి విజయవంతముగా ముగించారు. మీ యొక్క జీవితమును లోక సుఖభోగములచేతను ఎంత కాలమును వృధా చేసియున్నారు అని కొంచెం ఆలోచించి చూడండి. ఇక ఉండే కాలమునైనను మీరు సద్వినియోగము చేసుకొనవలెను. కాలము సమయము దేవుడు మీ కొరకు ఇచ్చే కృపావకాశము అన్నదానిని మరవకండి.



ఈ వేసవి కాల సెలవులను సక్రమముగా ఉపయోగించి మీ వల్ల అయిన పరిచర్యను మీ సంఘములలోనో లేదా ఏదైన ఒక పరిచర్యతో కలుసుకొని పరిచర్య చేయవచ్చును. ఏలయనగా "దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును పోనియ్యక సద్వినియోగము చేసుకొనుచు," (ఎఫెసీయు 5:16).

భూమి మీద ఆయన యొక్క పరిచర్యలో మూడున్నర సంవత్సరముల రోజుల కాలమే అన్నదానిని యేసు కాలము యొక్క గొప్పదనాన్ని బాగ ఎరిగియున్నారు. ఈ సమయములో ఆయన ఎంత త్వరగా కష్టపడి వేగముగా పరిచర్యను చేశారు అన్నదానిని లేఖనము మనకు నేర్పించుచున్నది. "పగలున్నంతవరకు నన్ను పంపినవాని క్రియలు మనము చేయుచుండవలెను; రాత్రి వచ్చుచున్నది, అప్పుడెవడును పనిచేయలేడు" (యోహాను 9:4). కాలము ఎంత ముఖ్యమైనది అన్నదానిని లోకమునకు తెలియజేయుట కొరకు ఆయన కాలమును పగటి కాలము మరియు రాత్రి కాలము అని రెండుగా విభజించారు. పగటి కాలం కృపాకాలమును సూచించుచున్నది. ఈ రోజులలో మనము ఎంతమంది ప్రజలను రక్షణలోనికి నడిపించవలెనో చేయవలెను. ఏలయనగా పనిచేయలేని రాత్రికాలం వచ్చుచున్నది. ఆ రోజులలో మనము ఏమి చేయలేము అన్నదానిని గుర్తుంచుకోండి.

నాకు ప్రియమైన యవ్వనస్థులారా, ఈ లోకసంబంధమైన జీవితము ద్వారా మీరు ఒకే ఒక్కసారి మాత్రమే వెళ్లుచున్నారు. మీరు దాటుచున్న మార్గములో ఎన్నటికిని తిరిగి వెళ్లలేరు. కాబట్టి ఉండే సమయమును సరిగ్గా వినియోగించుటకు త్వరపడండి. భూమి మీద మనము జీవించు సంవత్సరములను ఖర్చు చేసే సమయమును ప్రభువు చూచుచున్నారు. కాబట్టి మీ యొక్క జీవితములో సమయమును సక్రమముగా వినియోగించి దాని ద్వారా నిత్యత్వమును స్వతంత్రించుకొనండి. క్రీస్తుని ఎరిగే తెలివిలో ఎదగండి. రోజులను సక్రమముగా వినియోగించి తలాంతులను సంపాదించుకొనండి. అప్పుడు మీరు ఎన్నటెన్నటికిని ఆశీర్వదించబడియుండెదరు.

# నీ విశ్వాసము ఎక్కడ?





"మరియొకనాడు ఆయన తన శిష్యులతోకూడ ఒక దోనెయెక్కి సరస్సు అద్దరికి పోదమని వారితో చెప్పగా, వారు ఆ దోనెను త్రోసి బయలుదేరిరి. వారు వెళ్లుచుండగా ఆయన నిద్రించెను. అంతలో గాలివాన సరస్సుమీదికి వచ్చి దోనె నీళ్లతో నిండినం దున వారు అపాయకరమైన స్థితిలో ఉండిరి గనుక ఆయనయొద్దకు వచ్చి – ప్రభువా ప్రభువా, నశించిపోవుచున్నామని చెప్పి ఆయనను లేపిరి. ఆయన లేచి, గాలిని నీటిపొంగును గద్దింపగానే అవి అణగి నిమ్మళమాయెను. అప్పుడాయన – మీ విశ్వాసమెక్కడ అని అని వారితో అనెను. అయితే వారు భయపడి -ఈయన గాలికిని నీళ్లకును ఆజ్ఞాపింపగా అవి లోబడుచున్నవే; ఆయన యెవరో అని యొకనితో నొకడు చెప్పుకొని ఆశ్చర్యపడిరి."



యేసు తన శిష్యులతో కూడ దోనెలో ఎక్కి గలిలయకు ప్రయాణించారు. యేసు దోనెలో ఆ దరికి వెళ్లుదాము రండి అని చెప్పి శిష్యులతో ప్రయాణించినప్పుడు, అలసినవాడిగా దోనెలో నిద్రించాడు. ఎందుకనగా, ఆయన వేకువజామున లేచి ప్రార్థన చేస్తారు, సాయంత్రము ప్రార్థిస్తారు, ప్రతిరోజు ప్రజలమధ్యలో పరిచర్య చేసి, అద్భుతములను చేసి, అలసిపోయి యుండుటవలన ప్రయాణములలోనే ఆయన నిద్రించుటకు సమయము దొరికేది.

ఆయన నిద్రించిన సమయములో, సుడిగాలి ఏర్పడి, దోనె కూలిపోయేవిధంగా నీళ్లు దోనెలోనికి వచ్చుటకు ప్రారంభించింది. వెంటనే శిష్యులు నీటిని తీసివేసి తమ్మును కాపాడుకొనుటకు ప్రయాసపడి వారివల్ల కాని స్థాయికి వచ్చినప్పుడు, "మేమంతా నశించిపోవుచున్నాము, మీరు నిద్రించుచున్నారే" అని చెప్పి యేసయ్యను లేపారు. వెంటనే యేసు లేచి గాలిని నీటిని చూచి "కురవవద్దు నిమ్మళముగా ఉండు" అని గద్దించారు; గాలి నిమ్మళమాయెను, వ్యాధిగ్రస్తులను చూచి 'వ్యాధి తొలగును' అన్నవెంటనే వ్యాధి బయలువెళ్ళుచున్నది, 'లేచి నడువు' అని చెప్పినవెంటనే కుంటివారు లేచి నడుచుచున్నారు,



సాతాను తరిమినట్లయితే సాతాను వెళ్లిపోవుచున్నది, ఇప్పుడు ప్రకృతిని కూడ ఆయన గద్దించినట్లయితే నిమ్మళముగా వున్నది అని శిష్యులు అందరు ఆశ్చర్యపడుచున్నారు.

**ఇప్పుడు, యేసు శిష్యులను చూసి మీ విశ్వాసమెక్కడ? ఎందుకు భయపడ్డారు? ఎందుకు మునిగిపోవుచున్నాము అని ప్రలాపించారు? ఎందుకు కలతచెందారు?** అని అడుగుచున్నారు. అందుకు వారు సుడిగాలి వీచి, నీళ్లంతా దోనెలోనికి వచ్చి, నీళ్లు భయంకరముగా చొచ్చుకొని వచ్చినది, అందువలన మునిగిపోతామేమో అని మేము భయపడ్డాము అని చెప్పారు. అందుకు యేసు, మీ యొక్క విశ్వాసము ఎక్కడ? అని అడిగారు. అప్పుల సమస్య అనబడే గాలి కొట్టుచున్నదా? వ్యాధి అనబడేది కొట్టుచున్నదా? వివాహ సమస్య అనబడే గాలి వీచుచున్నదా? నష్టము అనబడే పెద్ద గాలి కొట్టుచున్నదా? ఇలా నేడు మీ యొక్క జీవితపు దోనెలో పలురకాలైనటువంటి గాలులు వచ్చి గుద్దుకొనుచున్నదా? మీరు ఎందుకు భయపడుచున్నారు? ఎందుకు కలతచెందుచున్నారు? పరిస్థితిని చూచి మీరు కలతచెందుటకు కారణం ఏమి? యేసు మిమ్మల్ని చూచి, మీ విశ్వాసము ఎక్కడ? అని అడుగుచున్నారు.

## యేసు ఎందుకు అలా అడుగుచున్నారు...

ఎటువంటి సమస్య వచ్చినను, ఎన్ని సుడిగాలులు వీచినను, ఎన్ని సముద్ర తుపానులు వచ్చినను, మీరు విశ్వాసముగా ఉండినట్లయితే దానిని ఎదుర్కొనుటకు అవుతుంది. మీరు విశ్వాసముతో ఎటువంటి సుడిగాలిని ఎదుర్కొనుటకు అవుతుంది. మీరు విశ్వాసముతో నుండినట్లయితే అద్దరికి వెళ్లుటకు అవుతుంది. అందుకు దేవుడు ఎదురుచూచే విషయమే విశ్వాసము. అందుకే యేసు "మీ విశ్వాసమెక్కడ" అని అడుగుచున్నారు.

40 సంవత్సరములు అరణ్యములో 30 లక్షల మందికి లోటు లేకుండా ఆహారమునననుగ్రహించి నడిపించిన ప్రభువు, మీకు ఒక ఉద్యోగమునననుగ్రహించరా? మీకు ఒక వృత్తిని దయచేయరా? మీ పిల్లలను చదివించరా? మీ పిల్లలను పోషించలేరా? మీ పరిచర్య అవసరతలను తీర్చలేరా? అన్ని ఆయన వలన కలుగుతుంది. కాని "మీ యొక్క అవిశ్వాసముచేత మాత్రమే మీరు పొందుకొనలేకుండా ఉన్నారు, మీరు సందేహపడి, నన్ను వెదకకుండా, పరిస్థితిని చూసినట్లయితే మీరు భయపడి, అణగద్రొక్కబడుచున్నటువంటి పరిస్థితిలో ఉన్నారు" అని ప్రభువు చెప్పుచున్నారు.

అనేకులు కలతచెందుటకు కారణము ఏమి తెలుసునా? మీ యొక్క చదువు పట్టభద్రతను నమ్ముచున్నారు. మీ యొక్క వృత్తిని నమ్ముచున్నారు, ఉద్యోగమును నమ్ముచున్నారు యేసయ్యా మీద ఉంచే నమ్మకముకన్నా మీ యొక్క ఉద్యోగముమీద, ఎక్కువ నమ్మకము కలిగియుండుటవల్లనే ఉద్యోగము కోల్పోవుట కలుగుచున్నది. వ్యాపార నష్టము కలుగుచున్నది, పిల్లల మీద విశ్వాసముంచుకొనుచున్నారు కదా పిల్లలు చేయి వదిలి వేశారు. ఎవ్వరిని దేనిని నమ్ముకొనకుండా, యేసయ్యను నమ్ముకొని నిలబడుటకు అలవాటు పడవలెను. మీ యొక్క విశ్వాసము యేసయ్య మీద ఉండవలెను. అప్పుడు ప్రభువు మిమ్మల్ని అద్దరికి తీసుకొని వెళ్లును. మునిగిపోయేందుకు వదిలివేసే దేవుడు కాదు మన ప్రభువు. దోనెయొక్క చుక్కాని అయినటువంటి యేసు మీ యొక్క జీవితపు దోనెలో ఉండినందువలన విశ్వాసముతో ప్రయాణించండి; ఖచ్చితంగా నష్టములేకుండా అద్దరికిచేరెదరు!

**ప్రియమైన యవ్వనస్థులార! సమస్య, పోరాటములు ఇక్కట్లలో ఏమి చేసేది అని కలతచెందియున్నారా? ప్రభువును విశ్వసించండి. మీరు విశ్వసించినట్లయితే అద్భుతమును పొందుకొనుటకు అవుతుంది. విడుదల పొందుకొనుటకవుతుంది, ఆశీర్వాదమును పొందుకొనుటకు అవుతుంది, యేసయ్య మీద ఉంచే విశ్వాసము ఆశీర్వాదమును తీసుకొని వచ్చును. మీ యొక్క విశ్వాసమును బలపరచండి. అద్భుతమును చూడండి!**

# వీరము కలిగిన తిమోతి



Hi friends, ఎలా ఉన్నారు? వీరము కలిగిన తిమోతి అన్నటువంటి శీర్షిక ద్వారా, మరలా మిమ్మల్ని కలుసుకొనుటలో మిక్కిలి సంతోషం. అందరు ఈస్టర్ పండుగను సంతోషముగా జరుపుకున్నారని ప్రభువునందు తలంచుచున్నాను. మనకొరకే ఈ ప్రపంచములో పుట్టి, మనకొరకే మరణించి, సజీవముగా లేచిన ఈ దేవుడిని మనము ఆరాధించుచున్నాము అన్నది ఎంత గర్వించదగ్గ విషయము కదా? అవును, 'ప్రభువును తన దైవముగా చేసుకొనిన ప్రజలు ఎంత అదృష్టం గలవారు' అని లేఖనము మనకు స్పష్టముగా చెప్పుచున్నది.

అవునండి, మనము నిజముగానే భాగ్యవంతులమే. ఎందుకో తెలుసునా? మరణించి సజీవముగా లేచిన దేవుడిని మనము ఆరాధించుచున్నాము. అప్పుడు మనము భాగ్యవంతులమే కదా! అది సరే, మన దేవుడిని సజీవునిగా నిరూపించుటకు మనము ఏమి చేయవలెను? మనము కూడ మనయొక్క తిమోతి వలె రంగంలో దిగుదామా?


గడచిన నెల, తిమోతి సేవకు ఆహ్వానించబడినదానిని, ఆయన తనయొక్క పరిచర్యను ప్రారంభించిన రోజులలో సంఘములు అభివృద్ధి చెందినదానిని గురించి చూసాము.

పరిచర్యకు వెళ్లిన తిమోతి కేవలం అభివృద్ధిని మాత్రం చూశారా? మనము ఒక విషయమును ప్రారంభించేటప్పుడు, అందులో అభివృద్ధిని మాత్రమే కాదు ఓటములను, వ్యతిరేకతలను ఎదుర్కొంటాము కదా? అదేవిధంగా తిమోతి యొక్క జీవితములో ఏమి జరిగినది, తిమోతి వేటిని ఎదుర్కొన్నారు, అని ఈ నెల చూద్దామా? రండి శీర్షికలోనికి వెళ్దాము.



తిమోతి అపోస్తలుడైన పౌలు యొక్క బృందముతో కలుసుకొనిన తరువాత వారు ఫ్రుగియా, గలతీయ లాంటి పరిశుద్ధాత్ముడు చెప్పే స్థలములకు మాత్రమే వెళ్లి సువార్తను ప్రకటించుచువచ్చారు. పరిశుద్ధాత్ముని ద్వారా ఆటంకపరచబడిన స్థలములకు వెళ్లలేదు. ఒక రోజు మాసిదోనియ దేశస్థుడు ఒకడు పౌలు వద్దకు వచ్చి, మీరు మాసిదోనియకు వచ్చి మాకు సహాయము చేయవలెనని తనను వేడుకొనుచున్నట్లు దర్శనము చూచాడు (అపో 16:9). వారికి సువార్తను ప్రకటించునట్లు ప్రభువు ఆహ్వానించారని పౌలు నిశ్చయించుకొని, వెంటనే బృందముగా తిమోతితో పాటు బయలుదేరుటకు పౌలు నిర్ణయించుకున్నాడు (అపో. 16:10).

సముద్ర మార్గముగా, మాసిదోనియ దేశమునకు చెందిన ఫిలిప్పు పట్టణమునకు వీరు వచ్చారు. అక్కడ ఒక వాగుదగ్గర కూర్చొని అనేకమంది స్త్రీలకు సువార్తను ప్రకటించారు. ఆ సువార్తను విన్నటువంటి లుదియాను ఆమె యొక్క కుటుంబస్థులును రక్షించబడి బాప్తిస్మము పొందుకొన్నారు. తిమోతికి చెప్పలేనంత సంతోషం. మనము ఒకరికి సువార్తను ప్రకటించి వారు రక్షించబడి బాప్తిస్మము పొందుకొన్నప్పుడు, మనము మాత్రమే కాదు



మనతో కూడ పరలోకముకూడ చేరి సంతోషించును కదా? అలాగే లేఖనము చెప్పుచున్నది.
అరెరే.. తిమోతి పరిచర్యకు వచ్చినవెంటనే ఒక వైపు సంఘములు పెరిగి అభివృద్ధి పొందుచున్నది, మరోవైపు కుటుంబముగా రక్షించబడుచున్నారు, కాని అన్ని సందర్భము ఇదే పరిస్థితిని చూడలేదు. ఒకరోజు సోదె చెప్పే ఒక అమ్మాయి వీరిని మహోన్నతమైన దేవుని యొక్క సేవకులు అని పొగడుచుండెను. ఇలాగే అనేక రోజులుగా చేయుచుండినదానిని చూసిన పౌలు, కోపము కలిగి, ఆమె వద్దనుండి సోదె చెప్పే ఆత్మను తరిమి వేశాడు. దానిని చూసిన ఆమె యొక్క యజమానురాలు ఆమె యొక్క ఆర్జన బాధించబడినందువలన కోపము కలిగి పౌలు, తిమోతిని మరియు ఆయన యొక్క బృందమువారిని, ఆ పట్టణములో గల అధికారులకు ముందు లాక్కొని వెళ్లారు. వారు చేసిన సువార్త పనికి కారణం చూపించి వీరి మీద నేరారోపణ చేశారు. దీనిని విన్న ప్రజలకు వ్యతిరేకముగా లేచి వారియొక్క వస్త్రములను చింపి భయంకరముగా కొట్టి చిత్రహింసలకు గురిచేశారు. పౌలును సీలాయును చెరశాలలో వేయించబడ్డారు. తిమోతి తనయొక్క మొదటి ప్రయాణములోనే ఈ భయంకరమైన అనుభవమును పొందుకొన్నారు. అదే సమయమందు వారు ప్రభువు ద్వారా అతిశయింపదగిన విధముగా చెరశాలలోనుండి విడుదల



చేయబడినదానిని కళ్ళతో చూశారు. ఇది ఆయన యొక్క విశ్వాసమును బలపరచినది.

థెస్సలొనీకయుల పట్టణములోను యూదులు పౌలుకు వ్యతిరేకముగా లేచి కలహించారు. పెరోయాలోను ఇదే పరిస్థితి కొనసాగింది. కాబట్టి సీలాను, తిమోతిని ఆ పట్టణములోనే ఉండుకొని పౌలును సముద్ర మార్గముగుండా పంపివేశారు. కోటయొక్క గోడవలే నుండిన, పౌలు అపోస్తలుని తోడులేకుండా, వీరు ఒంటరిగా ఆందోళనకారులను ఎదుర్కొన వలసియుండును. ఈ అనుభవం తిమోతికి వ్యతిరేకతలను ఎదుర్కొనే మనోభావమును, విశ్వాసమును రూపొందించి యుండవచ్చును కదా?

"...నాగటిమీద చెయ్యి పెట్టి వెనుకతట్టు చూచు వాడెవడును దేవుని రాజ్యమునకు పాత్రుడుకాడని వానితో చెప్పెను" (లూకా 9:62) అని లేఖనము చెప్పుచున్నది. నాగటి మీద చేతులుంచిన తిమోతి వ్యతిరేకతలను సవాళ్లను చూసి భయపడలేదు. పరిస్థితులకు తగినవిధంగా క్రీస్తునందు తనకు పరిణితి తెచ్చుకున్నారు. ఆయన పరిచర్య చేసిన అన్ని స్థలములలోని ఆహ్వానము అందలేదు. బదులుగా, కొన్ని స్థలములలో అవమానములును, ఇక్కట్లు ఎదుర్కొనవలసి వచ్చినది. అయినను ధృఢముగాను, తెగింపుతోను క్రీస్తునందు కొనసాగించి పరిచర్యను చేశారు. ఈ చిన్న వయస్సులోనే ఇంత పెద్ద అలలతోను ఎదురీత కొట్టి విజయమును చూసిన తిమోతి యొక్క ఈ గుణము అనగా వ్యతిరేకతల మధ్యలో ముందుకు వెళ్లే ఈ తత్వం పొగడవలసినదే కదా? సాధారణముగా యవ్వనస్థులు అంటేనే prestige చూస్తారు. ఒకవేళ అతను అవమానించబడిన స్థలములలో Prestige చూసియుండినట్లయితే, ఈ పరిచర్యను కొనసాగించి చేసియుండలేరు కదా? లేదా భయపడి వెనుతిరిగి పోయియుండినట్లయితే లుదియా, కొర్నేలియు, చెరశాల అధికారి వంటివారు రక్షించబడియుండెదరా? తిమోతి పిరికి స్వభావము కలిగిన వ్యక్తే, కాని ఆ కఠిణమైన పరిస్థితిలోను పరిశుద్ధాత్ముని సహాయముతో ధైర్యము గలవానిగా తననే చెక్కుకొన్నాడు. ఒక వేళ మీరు బాగా పరిచర్య చేసే అవకాశము కొద్ది మందియొక్క భయంకరమైన మాటలు మిమ్మల్ని గాయపరచి, మీరు పరిచర్యను కొనసాగించుటకు అడ్డంకిగా ఉండియుండవచ్చును. లేదా పలు సవాళ్లను వ్యతిరేకతలను పరిచర్యలో మీరు అనుభవించియుండవచ్చును. వాటిని చూసి స్తంభించిపోయియుండినట్లయితే కలతచెందకుడి.

**తిమోతివలె మీరు అప్పగించుకొనండి, ఎవరికి తెలుసును ఒక వేళ పెద్ద రాజులు మరియు అధికారులు రక్షించబడుటకు, మీరు కూడ దేవుని ద్వారా ఎన్నుకొనబడిన ఒక పాత్రగా కూడ ఉండియుండవచ్చును!**

- వీర శకం కొనసాగును...

# NEXT LEVEL



యవ్వనస్థులకు నా యొక్క ప్రియమైన శుభములు. జీవిత ప్రయాణము అన్నది చాలా సులభము కాదు. అది ఒక యుద్ధ రంగం. సాధారణముగా Mobile Phoneలో Game ఆట్లాడితే కూడ చాలా levels దాటుకొన్న తరువాతనే విజయము పొందుకొనుటకవుతుంది. అదే విధంగానే మన యొక్క జీవిత ప్రయాణము. మనము దాటుకొనే ప్రతి ఒక్క ప్రయాణము విజయము వైపుగా మనలను నడిపించును. కాని బాటలను దాటవలెనంటే, ఎదురుగా వచ్చే సమస్యలు, ఓటములు, ఏమార్పులు వంటివాటిని ఖచ్చితంగా ఎదుర్కొనవలెను. అలా అన్నిసార్లు ఎదుర్కొని విజయమును చూసిన విజయవంతునియొక్క జీవిత ప్రయాణము మీ కొరకు.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రములో మిక్కిలి పేదదైన కుటుంబములో పుట్టి పెరిగిన యశస్వి జైశ్వాల్ (Yashasvi Jaiswal). ఇతను చిన్న వయస్సునుంచే క్రికెట్ మీద ఎక్కువ ఆశక్తి కలిగియున్నారు. ఎలాగైన క్రికెట్ శిక్షణ పొందుకొని పెద్ద క్రికెట్ వీరునిగా మారవలెను అన్నదే ఇతనియొక్క కల. కాని కుటుంబము యొక్క కష్టం కారణముగా ఇతనివల్ల ఎటువంటి శిక్షణకు వెళ్లుటకు కుదరలేదు. ఇతనితో పాటు ఇంట్లో 6 పిల్లలు ఉన్నందువలన చదువుకొనుటే మిక్కిలి శ్రమగా ఉండేది. ఒక వైపు కుటుంబము యొక్క పేదరికము, మరోవైపు క్రికెట్ మీద ఈయన కలిగియున్న ఎక్కువ శ్రద్ధ; ఏమి చేసేది అని తెలియకుండా గందరగోళమైన పరిస్థితిలో ఉండిన జైశ్వాల్ తనయొక్క 10వ వయస్సులో తనయొక్క క్రికెట్ కలను ప్రారంభించుటకు ముంబయ్‌కు వెళ్ళారు.

ముంబయ్‌లో ఒక పాల అంగడిలో పనిచేస్తూనే క్రికెట్ శిక్షణ పొందుకొన్నారు. కఠినమైన శిక్షణనిమిత్తం, అంగడిలో ఎక్కువ సమయము పని చేయుటకు కుదరనందువలన, కొద్ది రోజుల్లోనే, అక్కడనుండి వెలివేయబడ్డారు. ఎక్కడికి వెళ్లేది? ఏమి చేసేది? అని తెలియకుండా మార్గములో తిరుగులాడుచుండిన జైశ్వాల్, ముంబయ్‌లో గల ఆసాద్ మైదానములో గల గుడారములో బసచేసారు. తనయొక్క జీవనాధారమునకు Part timeగా పాణీపూరి వ్యాపారము చేస్తూవచ్చారు. మూడు సంవత్సరములు ఇదే మైదానములో బసచేసి క్రికెట్ శిక్షణను తీసుకున్నారు. ఇరువైపుల, జీవితమును నడుపుటకు పోరాడుచుండిన జైశ్వాల్, మరోవైపు, అతనియొక్క సామర్థ్యమును ఎలా అవకాశముగా మార్చుకొనుట తెలియకుండా తపించాడు. క్రికెట్ వీరునిగా మారవలెనన్నటువంటి నమ్మకముతో ప్రతిరోజు ఆసాద్ మైదానమునకు వందలకొలది పిల్లలు ఆట్లాడుడకు వచ్చేవారు. అంతపెద్ద గుంపులో ఒంటరిగా నిలబడుట సులభముకాదు.

ఒకరోజు, ముంబయ్‌లో క్రికెట్ అకాడమీని జరుపుచు వచ్చిన జావాలా సింగ్ జైశ్వాల్ యొక్క సామర్థ్యమును చూసి ఆశ్చర్యపడి, అతని శిక్షణనిచ్చుట మాత్రమేకాదు, అతనికి ఆహారము మరియు బసచేయుటకు స్థలమును ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. జైశ్వాల్ తనయొక్క సామర్థ్యమును ఇక్కడ బాగా సానబెట్టారు. ముంబయ్‌లో



జరిగిన పాఠశాల స్థాయి పోటీలలో ఒకటైన గైల్స్ షీల్డ్ (Giles Shield) పోటీలో ఆశ్చర్యపడే విధంగా 319 రన్నులు తీసి 13/99 వికెట్లను పడగొట్టినదే జైశ్వాల్ యొక్క విజయముకొరకైన మొదటి ప్రయాణం. ఈ సాధన లింకా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో (Limca Book of Records) స్థానము పొందుకొనినది. తరువాత ముంబయ్ U-19 జట్టులకొరకై ఆట్లాడుటకు ప్రారంభించారు. 2018లో ఇండియా U-19 జట్టులో ఆయన ఎన్నుకొనబడుటకు ఇది మార్గమువేర్పరచినది.

2020వ సంవత్సరం జరిగిన under-19 ప్రపంచ కప్పు పోటీలో ఆట్లాడి ఎక్కువ రన్నులు తీసి పోటియొక్క ఆటనాయకునిగా బిరుదును పొంది అందరి చూపును త్రిప్పుకున్నారు. తరువాత ఐ.పి.ఎల్ (IPL) ప్రారంభములో ఆట్లాడు అవకాశము దొరికినది. టెస్ట్ చరిత్రలో ఒక ఆటలో 20 సిక్సులు కొట్టిన మొదటి ఆటగాడు జైశ్వాల్. సునీల్ గవాస్కర్ తరువాత, 22 వయసులో ఒక టెస్టు మ్యాచులో 500 రన్నులను సాధించిన రెండవ ఇండియన్ కూడ ఇతడే. ఈ విధంగా తనకు దొరికిన ప్రతి ఒక్క అవకాశమును మిక్కిలి చక్కగా ఉపయోగించి ఒక్కొక్క Levelకు వెళ్ళి నేడు మనము చూసి ఆశ్చర్యపడే సామర్థ్యముకలిగిన క్రికెట్ వీరునిగా ఉన్నారు.

దీనిని చదివే యవ్వనసాధకులారా, యషశ్వి తనకు ఎదురుగా కొండవలెనుండిన పేదరికమును పోరాడి జయించి, లెక్కలేనన్ని అడ్డంకులను తెగింపుతో దాటుకొని, తనయొక్క సామర్థ్యముచేత అవకాశములను చేజిక్కించుకొని, తనయొక్క క్రికెట్ కలను నెరవేర్చి చూపించియున్నారు. మనము కూడ మనయొక్క కలను నిజము చేయవలెనంటే ఒక్కొక్క Levelగా వెళ్లుతూనే ఉండవలెను. అలా దాటుకొని వెళ్లేటప్పుడు మిక్కిలి కఠిణముగానే ఉంటుంది. కాని సొమ్మసిల్లిపోకుండా ముందుకు వెళ్లుతూనే ఉండినట్లయితే విజయము నిశ్చయము. Next level-కి వెళ్లుటకు సిద్ధముగా ఉన్నారా?

**Believe in yourself and you will be unstoppable.**

యేసు విడిపించుచున్నాడు **ప్రపంచ ఉజ్జీవ ప్రార్థన కేంద్రము!**

**చిత్తూరులో**

D.No. 2-1016, 1st Floor,
Kamlambal Street,
Readspet, Konga Reddy Palli,
Chittoor, A.P., Pin-517001.
**Ph: 94877 34603.**

**హైదరాబాద్ లో**

No. 6-3-1090/C/4,
Rajbhavan Road, Somajiguda,
Hyderabad - 500 082.
**Ph: 040-4202 4222 / 81060 72222 / 73309 72020**

**తిరుపతి లో**

D.No- 19/8/112/5, 3rd Floor,
Celect mobile shop building,
Opposite to 'Unlimited' showroom,
Hathiramji Colony,
Tirupathi – 517501
**Ph: 94889 38305**

**Timing: 9:00 A.M. to 7:00 P.M.**

దేశం కొరకు ప్రార్థన చేయండి,
అప్పుడు ప్రభువు మీ దుఃఖమును సంతోషముగా మార్చును.

మిమ్మును ప్రేమతో పిలుచుచున్నవారు, **సహో. మోహన్ సి లాజరస్**

# ప్రార్థించే హస్తముతో
## మే 2024

## నీటి కొలనులు





దేశములో 24,24,250 నీటికొలనులు ఉన్నట్లు నిర్ధారించబడియున్నది. వాటిలో 97.1% గ్రామ శివార్లలోను, 2.9% నగర శివార్లలోను కలవు. దేశములో మొత్తం నీటికొలనులు పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఆంధ్ర ప్రదేశ్, ఒడిశ్శా, అస్సాం రాష్ట్రాలలో ఎక్కువ స్థాయిలో ఉన్నవి. ఇండియాలో 2080-లో నీటినిల్వ శాతం పెద్దమొత్తంలో తగ్గును అని పరిశోధన వెళ్లడించియున్నది. నీటినిల్వ శాతం తగ్గిపోవుట, ఇండియా యొక్క 143 కోటి జనాబాలో మూడింటిలో ఒక భాగములో జీవనాధారమునకు ఆపదగా మారును.

### ప్రార్థన విన్నపములు


1.ఇండియాలో నీటికొలనులు, సరస్సులు అని 24.24 లక్షల నీటిమడుగులనుంచి నీరు ఆటంకములేకుండా దొరుకునట్లు ప్రార్థించండి.

2.వేసవి వేడి ఎక్కువగుటచేత ఎండ చేత ముట్టబడి ఎటువంటి దుష్ప్రభావములు కలుగకుండ ప్రజలు కాపాడబడునట్లు ప్రార్థించండి.

3.త్రాగు నీరు ఆటంకములేకుండా దొరుకునట్లు ప్రార్థించండి.

4.నీటికొలనులు ఆధునీకరించబడుటకు, సరిచేయబడునట్లు ప్రార్థించండి.

## ఎండ ప్రభావం







ఇండియా మాత్రమే కాదు ప్రపంచస్థాయిలో ముఖ్యమైన సమస్యగా ఉంది ప్రపంచ వేడి పరీక్ష కేంద్రములో. ఇండియాలో గడచిన 123 సంవత్సరములలో లేనటువంటి స్థాయికి 2వ సారిగా 2023వ సంవత్సరములో మాత్రమే వేడి స్థాయి హెచ్చించబడియున్నది. ఈ సంవత్సరము (2024) వేడి స్థాయి హెచ్చించబడునని సూచించుచున్నది. ఈ కాలస్థితి మార్పు కారణముచేత 2023లో మాత్రమే 2,376 మంది ప్రాణాలు కోల్పోయియున్నారు. 2027వ సంవత్సరములో నేలమీద పడే భూమియొక్క సరాసరి వేడిస్థితి 1.5 డిగ్రీ సెల్సియస్ కన్నా పెరిగి 66% పెరిగేందుగు అవకాశమున్నట్లు పరిశోధకులు తెలుపుచున్నారు.

### ప్రార్థన విన్నపములు

1.ఈ సంవత్సరం ఎండ యొక్క తీవ్రత తగ్గించబడునట్లు, కాలస్థితిలో ఒక మార్పు కలుగునట్లు ప్రార్థించండి.

2.ఎండ చేత ఎటువంటి మరణములు సంభవించకుండ దేవుడు కాపాడునట్లు ప్రార్థించండి.

3.ఎండ యొక్క తాపముచేత వ్యాధులు, క్రిముల వ్యాప్తి తాకకుండునట్లు దేవుని పాలన కలుగునట్లు ప్రార్థించండి.

4.ఎండ యొక్క తాకిడి చేత వ్యవసాయం బాధించబడకుండునట్లు దేవుడు ఆశీర్వాదకరమైన వర్షమును ఇచ్చుటకు ప్రార్థించండి.







# విద్యార్థుల ఆత్మహత్య

2021వ సంవత్సరములో మాత్రమే సుమారు 13,000 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. (అనగా తిరుచ్చి 35 ఆత్మహత్యలు). ఇండియాలో విద్యార్థులు ఆత్మహత్య ఎక్కువగా జరిగే రాష్ట్రములలో మహారాష్ట్ర మొదటిస్థానము, మధ్యప్రదేశ్ 2 వ స్థానము, తమిళనాడు 3వ స్థానము వహించుచున్నది. 2017వ సంవత్సరములో 4711 విద్యార్థినీ విద్యార్థులు ఆత్మహత్య చేసుకొనియున్నారు. కాని 2021వ సంవత్సరములో ఇది 5693గ హెచ్చించబడియున్నది. విద్యాశాఖ మంత్రిత్వశాఖ నివేదిక ప్రకారం I.I.T, N.I.T వంటి కేంద్ర విద్య సంస్థలలో 122 మంది ఆత్మహత్య చేత మరణించియున్నారు.

## ప్రార్థన విన్నపములు

1. ఆత్మహత్య తలంపుతో ఉండే విద్యార్థినీ విద్యార్థులు విడుదల పొందుకొనునట్లు ప్రార్థించండి.

2. విద్యార్థినీ విద్యార్థులకు ఆత్మహత్యకు ప్రేరేపించే ఆత్మహత్య దురాత్మ బంధించబడునట్లు ప్రార్థించండి.

3. పరీక్ష ఫలితములకొరకు వేచియుండే విద్యార్థినీ విద్యార్థులకు ఎటువంటి తప్పుడైన నిర్ణయాలు తీసుకొనకుండునట్లు దేవుడు కాపాడునట్లు ప్రార్థించండి.

4. పాఠశాల చదువును కొనసాగించి చదువుటకు కుదరలేక తప్పుడు నిర్ణయాలను తీసుకొనకుండునట్లు విద్యార్థుల మీద దేవుని పాలన కలుగునట్లు ప్రార్థించండి.







# పాఠశాల విద్యాశాఖ

ఇండియాలో 14,89,115 పాఠశాలలు, 97 లక్షలకన్నా ఎక్కువైన ఉపాధ్యాయులు, 26.5 కోట్లకు ఎక్కువైన విద్యార్థులు కలరు. పాఠశాలలు తెరవబడే పరిస్థితిలో పాఠశాలకు రాని విద్యార్థినీ విద్యార్థులను తెలుసుకొని పాఠశాలలో చేర్పించుటకు పాఠశాల విద్యాశాఖ ప్రణాళికలు సిద్ధపరచుచున్నది. పాఠశాల రుసుము కట్టడము కుదరనందువలన, ఖచ్చితంగా సంపాదించ వలసిన పరిస్థితి, శరీర ఆరోగ్య సమస్య కన్నవారివల్ల మధ్యలో నిలిచిపోయే విద్యార్థినీ విద్యార్థులు పాఠశాలలో చేర్పించుటకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించులాగున పాఠశాల విద్యాశాఖ ప్రకటన జారీ చేసింది.

## ప్రార్థన విన్నపములు

1.ఇండియాలో అందరు ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల యొక్క భద్రత కొరకు ప్రార్థించండి.

2.పాఠశాలకు వెళ్లకుండా ఉండే విద్యార్థుల యొక్క కారణములను తెలుసుకొని మరలా పాఠశాలలో చేరి చదువుకొనుటకు అవకాశములను ప్రభుత్వం ఏర్పరచి ఇచ్చుటకు ప్రార్థించండి.

3.కుటుంబ కారణముగా పాఠశాల రుసుము చెల్లించుటకు కుదరకుండా పాఠశాలకు వెళ్లకుండా విద్యార్థులను తెలుసుకొని ప్రభుత్వ సహాయనిధిని అందించి విద్యను ప్రారంభించుటకు ప్రార్థించండి.

4.విద్యార్థినీ, విద్యార్థులకు దేవుని జ్ఞానము కలుగుటకును, వారు చదువుమీద శ్రద్ధ వహించుటకును ప్రార్థించండి.

# TECH - 4

# చరవాణిని నియంత్రించు!


Pick up the phone




## Hello స్నేహితుల్లారా!

చరవాణిని నియంత్రించు అనబడే శీర్షిక ద్వారా మిమ్మల్ని మరల కలుసుకొనుటలో సంతోషం. ప్రతి నెల చరవాణిని మనము నియంత్రించుట ఎలా అనే దానిని గురించి మీరు తెలుసుకొనుచున్నారు. ఈ నెల కూడ మీకు ఉపయోగకరమైన ఒక విషయమును గురించి ఈ శీర్షికలో చూద్దాం.

ఒక సంచలనమైన వేగమైన లోకములో మనము జీవించుచున్నాము. ఈ సంచలనమైన పరిస్థితిలో మనిషికి మతిమరుపు ఎక్కువగా కలుగుతుంది. అటువంటి పరిస్థితిలో మనము చూసే విషయములను రాసి ఉంచుకొనవచ్చును. కొన్ని సందర్భములలో రాసి ఉంచిన డైరీనో లేదా పేపరుముక్కనో పోగొట్టుకొనే పరిస్థితిలో చేసేది తెలియక జడియుచున్నాము. అనబడే పరిస్థితులలో మనకు పనికి వచ్చే మొబైల్ featuresలను గురించి ఈ నెల మనము చూద్దాం. Notes app ద్వారా మనము మనస్సులో ఉంచుకొనవలసినవాటిని అందులో నమోదు చేసియుంచుకొనవచ్చును. కొంత మంది తమ మొబైల్‌లో ఇటువంటి సౌకర్యాలు ఉండాయి అన్నటువంటి విషయాన్ని కూడ తెలుసుకోకుండా ఉన్నారు. సాధారణంగా అన్ని మొబైల్‌లోను notes అనే యాప్ default గా ఉంటుంది. అందులో ఎప్పటికప్పుడు చేసే పనులను పాయింట్లను వ్రాసుకొనవచ్చును. పాయింట్లను వ్రాసేటప్పుడే దానికి సంబంధించిన చాయాచిత్రములను అనుసందానము చేసుకొనవచ్చును. Check box అనబడే tool ద్వారా చేసి ముగించవలసిన విషయములను జాబితావేసుకొని, చేసి ముగించుకొన్న వెంటనే tick చేసుకొని పనిని మరచిపోకుండా చేయవచ్చును. కొన్ని notes చర్యలు stick notes అనబడే సౌకర్యాన్ని కలిగియుంటుంది. దీనిని ఉపయోగించుట ద్వారా చరవాణియొక్క home screenలో ముఖ్యమైన విషయములను వ్రాసియుంచుకొనవచ్చును. కాని చరవాణిలో వ్రాసియుంచినందువలన కొన్ని ముఖ్యమైన సమయములలో చార్జ్ లేకుండా పోవును, కొన్ని సందర్భములలో పాత చరవాణిని మార్చుకోవలసిన పరిస్థితి కలిగేటప్పుడు, చరవాణిలో వ్రాసినది వ్యర్థమైపోతున్నది అనబడే మానసిక స్థితి మీకు కలగవచ్చును. అటువంటి పరిస్థితిలో సహాయము చేసేదే మనయొక్క cloud storage అనబడే విధానమును వినియోగించవలయును.



అదేమి cloud storage అని అడుగుచున్నారా? మనము ఇచ్చే సమాచారమును Internet ద్వారా నమోదు చేసుకొని ఆయా సంస్థలయొక్క server అనబడే జ్ఞాపకశాలలో ఉంటుంది server అనబడే జ్ఞాపకశాలలో  ఉంటుంది. కావాలి అనబడే సమయములో మనము ఎక్కడున్నను, ఏ గణనయంత్రమును ఉపయోగించినను అక్కడ మనయొక్క email id log in చేస్తేనే, మీకు అవసరమైన సమాచారాన్ని ఏ స్థలములో ఉండినను అక్కడే పొందుకొనవచ్చును.




సరే notes పనికి అటువంటి ఒక వసతి ఉన్నదా అని మీరు అడిగినట్లయితే దాని సమాధానము అను అన్నదే.... google notes (keep notes) అనబడే యాప్ ను మనము డౌన్ లోడ్ చేసి అందులో మనయొక్క సమాచారమును వ్రాసి యుంచుకొన్నట్లయితే ఎక్కడ, ఎలా కావాలంటే మనము తీసుకొనవచ్చును. మీరు చరవాణిని మార్చినట్లయితే కూడ క్రొత్త చరవాణిలో కూడ మనయొక్క email id login చేస్తేనే అన్ని సమాచారములు అక్కడ ఉండును. దీని ద్వారా మీరు మీ జీవితములో మాటిమాటికి కలిగే మతిమరుపునుంచి, అందువలన కలిగే పర్యవసానములనుండి తప్పించుకొనవచ్చును.

యవ్వనస్థులైనటువంటి మనము జీవితములో ఇదేవిధంగా అనేక విషయములు మనము మరచిపోకుండా ఉంచుకొనుటకు ప్రభువు మనకు జ్ఞాపక శక్తిని ఇచ్చియున్నారు. సామెతలు 7:1-3 వాక్యములో "నా ఆజ్ఞలను నీవు మనస్సున నుంచుకొనినయెడల" అని చెప్పబడియున్నది. దాని అర్థం ఈ యవ్వన వయస్సులోనే దేవుని వాక్యములను మనము హృదయమునందు ఖచ్చితముగా వ్రాసుకొనవలెను. .

యేసు 40 రోజులు ఉపవసించిన తరువాత, సాతాను ద్వారా శోధించబడినప్పుడు వాక్యమైనటువంటి ఆత్మ ఖడ్గముచేతనే సాతానును ఎదిరించారు. కారణం లూకా వ్రాసిన సువార్తలో రెండవ అధ్యాయములో యేసు క్రీస్తు యెరూషలేము దేవాలయములో బోధకుల మధ్యలో కూర్చొని వారిని ప్రశ్నించారు అని చెప్పబడుచున్నది. దీని ద్వారా చిన్నవయస్సులోనే లేఖన వాక్యమును ఎరిగినవానిగా మనకు మాదిరిని ఉంచియున్నారు అన్నది తెలియబడుచున్నది. కాబట్టి మనము లేఖన వాక్యములను హృదయమైనటువంటి పలకమీద వ్రాసి సాతానును ఎదుర్కొనే శక్తిని పొందుకొందాం.

ఇంకా ఇదేవిధంగా ఇంకొక TECH సమాచారముతో మిమ్మల్ని కలుసుకుంటాను....

# కాల్చివేసే వేసవిని భరించుటకు..!



**సాధారణముగా ఏప్రిల్, మే నెలల్లో ఎండ కాల్చివేస్తుంది. కాని ఈ సంవత్సరం మార్చ్ నెలలోనే ఎండ కాల్చివేయుటకు ప్రారంభించింది. కాల్చివేసే వేసవి ఎండవలన శరీరములో నీటి శాతం తగ్గకుండా చూసుకొన వలెను. మనము తీసుకొనే పానీయాలు మన దాహమును తీర్చేది మాత్రమే కాదు శరీర వేడిని నియంత్రించి చల్లదనమునిచ్చేదిగాను ఉండవలెను.**



ఎండకాలములో పానీయముగానో, ఆహారముద్వారానో ఖచ్చితముగా తీసుకొనవలసినది మజ్జిగ అవుతుంది. మన శరీరమునకు చల్లదనమునిచ్చుటతోపాటు, జీర్ణ వ్యవస్తను మెరుగు పరుస్తుంది.



చెఱకు, అల్లం, నిమ్మ అన్నింటిని చేర్చి నూరి, పుదీనా చేర్చి ప్రకృతి పరమైన తియ్యదనపు రుచిని కలిగిన పానీయములో పీచుపదార్థము ఎక్కువగా ఉన్నది. ఐస్ చేర్చకుండా సేవించుట మంచిది.



ఎర్రని రంగు కలిగిన పుచ్చకాయ దాహమును తీర్చుటతోపాటు, ఎన్నో పోషకాలను కలిగియున్నది.



# రైలు ప్రయాణం...

## చెన్నై నుంగంబాకం రైలు నిలయం....

తాంబరంనుంచి – బీచ్ వరకు వెళ్లే రైలులో పనిని ముగించి వెనుతిరుగుతున్న విగ్గీ అలసటతో నిద్రపోవుచున్నప్పుడు, అకస్మాత్తుగా ఆంద్ర తట్టి నిద్రలేపాడు.



**ఆంద్రూ:** Hi రా విగ్గీ... ఇంత శబ్దములోను నీ వల్లనే బెడ్ రూములో నిద్రపోయే మాదిరి trainలో కూడా నిద్రపోనవుతుంది... వేరే లెవెల్ పో...

**విగ్గీ:** హమ్మయ్యా! రెండు రోజులు పని ఎక్కువ... ఈ రోజే అంతా ముగిసింది... సరే నీవు ఎప్పుడూ 6:15 trainలో వెళ్లిపోతావు ఈ రోజు ఏమి లేట్?

**ఆంద్రూ:** నాకు అదే కదా.... ఈ రోజు పని కొంచెం ఎక్కువ... ఎలా ముగించబోవుచున్నాను అని తెలియడంలేదు... Prayer చేయాలి.



**విగ్గీ:** ఏమాట్లాడకుండా మనమిద్దరము అమెరికా వెళ్లి మన మెదడులో చిప్ ఉంచుకొనవలసినదే.

**ఆంద్రూ:** దేనిని చెబుతున్నావు... ఇలాన్ మస్క్ కనిపెట్టిన N1 చిప్ ఆ?


**విగ్గీ:** అదే, ఆ చిప్ మాత్రం సెట్ చేసుకున్నామంటే ఈ పనిని చేయాలి అని మనము ఆలోచిస్తే మాత్రం చాలు; కంప్యూటరే అన్ని పనులను చేసి ముగించేస్తుంది.!

**ఆంద్రూ:** నేను కూడ విన్నాను, ఆశ్చర్యముగానే ఉన్నది. ఇంకా కొద్ది రోజులలో ఈ సాంకేతికతను ఉపయోగించుటకు ప్రారంభించేస్తారు అనే విధంగా ఉన్నది.

**విగ్గీ** (భ్రమించిపోయి): ఆలోచించి చూడు అన్ని పనులను సులభముగా చేసి ముగించవచ్చును.

**ఆంద్రూ:** ఒక వైపు మంచిదిగానే తెలుస్తుంది... కాని అన్ని సాంకేతికతలను రెండు వైపుల చూడాలి. ఆశ్చర్యం ఉంటే ఆపద కూడ ఉంటుంది.

**విగ్గీ:** వికలాంగులు, కళ్లు, చెవు మరియు మాట్లాడే శక్తి లేనివారికి ఇది మిక్కిలి ఉపయోగకరముగా ఉంటుంది అని చెబుతున్నారు. అది మాత్రమే కాదు




శరీరములో ఏమి సమస్య వచ్చినను ఇది వెంటనే కనిపెట్టేస్తుందని ఇలా అనేక ఉపయోగములను పేర్చుకుంటూ వెళ్తారు.

**ఆండ్రూ:** దీనిని అమర్చేదానికి  ఎక్కువ సమయము కూడ పట్టదు. ఉదయము వెళ్లినట్లయితే మధ్యాహ్నానికి చిప్ అమర్చుకొని వచ్చేయొచ్చును. చరవాణిలో 'play store ద్వారా దానికొరకైన యాప్ ను download చేసి Bluetooth ద్వారా చిప్-ను అనుసందానము చేసుకొనవచ్చును. రాబోయే కాలములో దీనిని ఇంకా అభివృద్ధి చేసి గణనయంత్రముతో అనుసంధానము చేసుకొన్నట్లయితే Googleలో వెళ్లి దేనిని ముట్టుకొననవసరము లేదు. దేని గురించి తెలుసుకొనవలెనో, దానిని ఆలోచిస్తేనే చాలంటా దానిని గురించిన అన్ని సమాచారములు చిప్ ద్వారా నేరుగా మన మెదడుకు వెళ్లి చేరిపోతుంది. కాని దానిలో కొన్ని ఇబ్బందులు కుడ ఉన్నాయి.

**విగ్గీ:** ఉ హూ... ఏమిట్రా ఇంతా సానుకూలంగా మాట్లాడుతున్నావు అని ఆలోచించాను... చెప్పు.

**ఆండ్రూ:** విగ్గీ, ఏ సాంకేతికతకు రెండు దిక్కులు ఉంటుంది. Example‌కు అణు శక్తిని మంచిగా ఉపయోగించినట్లయితే దానినుంచి విద్యుత్తును తీయవచ్చును; కాని అదే అణుశక్తిని ఆయుధము కూడ తయారు చేయవచ్చును. ఇప్పుడు అనేక దేశములు తమవద్ద అణు ఆయుధములను ఉంచుకొనియున్నారే? అదేవిధంగానే.

**విగ్గీ:** దీనిలో ఏమి కీడు ఉన్నది?

**ఆండ్రూ:** అనగా విగ్గీ.. ఇప్పుడుండే గణనయంత్రము, చరవాణి, సాంకేతికత వంటివాటిని సామాజిక వ్యతిరేకులు సులభంగా 'హ్యాక్' చేసేస్తారు కదా? అదే విధంగానే మన మెదడులో అమర్చబడిన చిప్-నికూడా ఎవరైన హ్యాక్ చేసేసినట్లయితే, ఆ మనిషి యొక్క పూర్తి నియంత్రణ వేరే ఒకరి చేతిలోనికి వెళ్లిపోతుంది. అది ఎంత



ప్రమాదకరముగా మారిపోతుందో ఆలోచించి చూడు. అది మాత్రమే కాదు మన మెదడులో అమర్చబడే 'చిప్' మెదడు వాపు కలిగించే అవకాశము ఉన్నది అని చెబుతున్నారు. కాని ఇది ఇప్పుడు పరిశోధనలోనే ఉన్నది.

**విగ్గీ:** ఇన్ని చిక్కులు ఉన్నవా? అలాగైతే ఏ టెక్నాలజీ ఉండినను కొంచెం పరిశోధించి చూడవలసినదే కదా.

**ఆండ్రూ:** అది మాత్రమే కాదు... (అని కొంచెం సంసయముతో చెప్పడానికి వచ్చినదానికి ఆపివేశాడు)

**విగ్గీ: ఏదో చెప్పేదానికి వచ్చి నమిలి మింగేశావు?**

**ఆండ్రూ:** వద్దంటే... నీకు చెప్తే వినవు.


**విగ్గీ:** పరవాల్లేదు చెప్పురా...

**ఆండ్రూ:** ఈ విధంగా అంత్యకాలములో వస్తుంది అని బైబిల్ లో చెప్పారు, దాని గురించే చెప్పేదానికి వచ్చాను.

**విగ్గీ:** (విసుక్కుంటూనే) : వద్దంటే వదలబోతున్నావా... చెప్పు.

(ఆండ్ర లేఖనమునుండి కొన్ని విషయములను అతనికి వివరించి చెప్పుటకు... ఇద్దరు మాట్లాడుకుంటూనే తమయొక్క స్థలములలో దిగిపోయారు).

వీరిద్దరి సంభాషణ కొనసాగును...




## దేవుని చిత్తము చొప్పున జీవిత భాగస్వామిని ఎన్నుకొనుట, అందువలన కలిసిన ఆశీర్వాదములు!

పరిశుద్ధ గ్రంథములో దేవుని చిత్తము చొప్పునే వివాహము ఆధికాండము 24వ అధ్యాయములో స్థానము పొందినది. వయస్సు మళ్ళిన అబ్రాహాము తన కుమారుడైనటువంటి ఇస్సాకుకు వివాహము చేయుటకు కోరారు. సాధారణముగా ఒక తండ్రి తన కుమారునికి జీవిత భాగస్వామికి వెదకేటప్పుడు, అందమైన, ప్రియమైన, తెలివైన అని పలు స్వభావములను పరిగణనలోనికి తీసుకొని వెదకుతారు. కాని అబ్రాహామో దేవునికి భయపడి అమ్మాయిని తన కుమారునికి తగిన జీవిత భాగస్వామిగా కావలెనని కోరుచున్నారు. అబ్రాహాము నివసించే కనాను దేశములో అటువంటి గుణగణాలు కలిగిన అమ్మాయి లేనందువలన, ఆయన తనయొక్క బంధువుల వద్దనుంచే ఇస్సాకుకు అమ్మాయిని వెదకునట్లు కోరుచున్నాడు.



ఇస్సాకు ఇంచుమించు నలభై సంవత్సరములు కలవానిగా ఉండినను, 'నా జీవిత భాగస్వామిని నా కన్నులకు ప్రియమైనదానిగా నేనే చూసి ఎంపిక చేసుకొంటాను' అని చెప్పలేదు. దేవుని చిత్తము చొప్పున తన తండ్రి గారి యొక్క ప్రయత్నములకు తనను అప్పగించుకున్నాడు. అబ్రాహాము కూడ, తన యొక్క వృద్ధాప్యమందు పుట్టిన వాగ్దాన పుత్రనికి, నా యొక్క చూపునకు ప్రసిద్ధినొందిన దానిగా, నేనే నేరుగా చూసి ఎంపిక చేస్తాను అని చెప్పలేదు. దేవుడు కార్యమును సఫలము చేయును అని ఆయననే విశ్వసించి, తన ఇంట్లో అన్నింటికి అధికారియైనటువంటి తన సేవకునియొద్ద ఆ బాధ్యతను అప్పగించారు.

అతడు తన యొక్క యజమానుని కుమారునికి తగిన భాగస్వామిని తెలుసుకొనుటకు ఇంచుమించు 1200 మైళ్ళు ఒంటెళతో ప్రయాణము చేసి, అక్కడ ఆడ పెళ్ళివారిని వెదకి తెలుసుకొని, వారితో మాట్లాడి, మెలిగి అవగాహన కల్పించడము మాత్రమే కాదు అమ్మాయిని కూడ తనతో పాటు తీసుకొని వెళ్లవలెను. ఇతడు అన్యదేశస్తుడిగా ఉండగా, ఇతనిని నమ్మి

అమ్మాయి ఇంటివారు అమ్మాయిని పంపవలెను. పెండ్లికుమార్తె మనస్ఫూర్తిగా పుట్టిన ఇంటిని వదిలి ఇతనితో వెళ్లవలెను. ఇదంతా జరగవలెనంటే దేవుడు కార్యమును సఫలము చేయవలెను అన్నదానిని బాగ ఎరిగియున్నారు. కాబట్టి ఊరిలోనికి వెళ్ళినవెంటనే ఒక బావి వద్ద నిలబడి దేవుని వద్ద బాధ్యతను అప్పగిస్తాడు. 'నేను త్రాగుటకు నీ కుండను వంచవలెను' అని నేను చెప్పునప్పుడు 'త్రాగుము' అని 'నీ ఒంటెలుకూడ త్రాగునట్లు నీరు పోసెదను' అని చెప్పే అమ్మాయి ఎవరో, ఆమెని మీరు మీ సేవకుడైనటువంటి ఇస్సాకుకు నియమించినవారు, నా యజమానునికి అనుగ్రహము చూపియున్నారు అని నేను దాని ద్వారా గ్రహించునట్లు చేయండి అని దేవుడైన ప్రభువు వద్ద ప్రార్థన చేసారు.

ఒక మనుష్యుడు త్రాగుటకు అతనికి త్రాగేనీరు ఇచ్చుట సులభము. ఒంటెలకు నీరు పోయుట సులభము కాదు. ఎందుకనగా సాధారణముగా ఒంటె ఎడారిలో జీవించే జంతువు. నీరు లేకుండా చాలా రోజులు జీవించే మిక్కిలి ప్రసిద్ధి చెందిన లక్షణము కలది (ship of the desert). కాని



నీరు త్రాగుటకు అవకాశము దొరికే టప్పుడు, సాధారనముగా 100 లీటర్ల నీటిని త్రాగేస్తుందంటా. రిబ్కా భుజము మీద ఉంచుకొనియున్న కుండ, మట్టి ద్వారా చేయబడియుండవచ్చును. కాబట్టి మాములు కుండ కొంచెం ఘనముగా ఉంటుంది. సుమారు 10 లీటర్ల నీటిని పడుతుంది అని తలంచుకొనండి. ఒక ఒంటేకి మాత్రము పది సార్లు, పది ఒంటెలకు వంద సార్లయినను బావిలో దిగి, ఎక్కి నీటిని తీసియుండవలెను. రిబ్కా యొక్క దీర్ఘశాంతము, కఠిణ శ్రమ, జంతువుల మీద ఉన్నటువంటి కనికరము, ఆతిథ్యమిచ్చే గుణం, వేరొకరి క్షేమములో బాధ్యత వంటి మంచి గుణములను తెలియజేయుచున్నది. సంపదలో శ్రీమంతుడైనటువంటి అబ్రాహామువద్దనో లెక్కకు మించిన జంతువులు ఉన్నందువలన, వాటిని కనికరముతో పరామర్శించుటకును, దేవదూతల యొక్క విందుకు వచ్చినట్లయితే వారికి ఆతిథ్యమిచ్చుటకును, లెక్కలేనంతమంది పనివారిని గమనించే శక్తి కలిగిన రూపవతియైనటువంటి రిబ్కానే ఇసాకుకు తగిన జీవిత భాగస్వామిగా దేవుడు నిర్ణయించియున్నారు.

పెండ్లికుమార్తె ఇంటి వారుకూడ 'ఇది యెహోవా వలన కలిగినది' మేము మంచిది, చెడ్డది ఏమి చెప్పకూడదు' అని సంతోషముతో తమ ఇష్టమును తెలియజేశారు. రిబ్కా కూడ ముందు వెనుక తెలియని ఒక వ్యక్తితో, వెళ్ళుచున్నావా అని అడిగే తన ఇంటివారికి, ధృఢముగా ధైర్యముగా వెళ్లుటకు ముందుకు వచ్చినది దేవుని మీద గల విశ్వాసమును బయలుపరచుచున్నది. ఇద్దరు ఒకరిని ఒకరు అంతవరకు చూసినది లేదు. అందమునో, సామర్థ్యమునో చూసి మాట్లాడి మెలగి జీవిత భాగస్వామిగా ఎంచుకొనలేదు. దేవుని చిత్తము చొప్పున పెద్దల ఇష్టముచొప్పున కుటుంబ జీవితములో ఏకముచేయబడ్డారు.

◂ వివాహమయి 19 సంవత్సరములు పిల్లలు లేకుండినను తన భర్తకు ఇంకొక వివాహము చేయకుండ దీర్ఘశాంతముతో ప్రభువు యొక్క పని వచ్చేంతవరకు వేచియుండినది. ఇసాకు తన భార్యకొరకు ప్రార్థించినవెంటనే. ఒకే గర్భములో 'కవల పిల్లలు' అనబడే రెండింతలైనటువంటి ఆశీర్వాదమును పొందుకొనుచున్నారు.

◂ ఇస్సాకు విత్తనములు విత్తినప్పుడు 100 రెట్లు ఆశీర్వాదము. అనగా పురుగు, పుత్ర, శత్రువులో పంటను ముట్టుకొనలేదు.

◂ సంతతియొక్క అశీర్వాదము, కొన్ని వందల సంవత్సరములయినను ఇతని సంతతియైనటువంటి ఇశ్రాయేలును' తెలియనివారంటి నేడు ఎవరు లేరు.

**ఈ విధంగా వివాహములు పరిశుద్ధాత్ముని ద్వారా నడిపించబడి, ప్రార్థనతోను కుటుంబస్థులయొక్క అంగీకారముతోను, ఆశీర్వాదముతోను జరిగినది ఎంత సంతోషకరము! అదే మిక్కిలి ప్రసిద్ధి చెందిన వివాహము కూడ!!**

**NISUIN BERIYTH ప్రారంభమవుతుంది)**

# సమయమును నిర్వర్తించడము ఎలా

కాలము బంగారము లాంటిది అని ఒక సామెత కలదు. కాని నేటి దినములలో బంగారమునకు అతీతమైనది అంటే అతిశయోక్తి కాదు. బంగారము, వస్తువు పోతే దానిని పొందుకొనవచ్చును. కాని గడచిన కాలమును (సమయమును) తిరిగి పొందుకొనలేము. కాబట్టి దొరికే సమయమును ఉపయోగకరమైన పద్ధతిలో నిర్వర్తించడము ఎలా అన్నటువంటి దానిని చూద్దాం.



## నమోదు చేసుకొనండి

తక్కువ మొత్తంలో ఒక వారం మీ యొక్క కార్యములను, ఉద్దేశములు మరియు సంభాషణలు నమోదు చేసుకొనుట ద్వారా, లేదా రాసి ఉంచడము ద్వారా సమయము ఎక్కడ వ్యర్థమగుచున్నది అన్నదానిని తెలుసుకొనవచ్చును.

## ప్రణాళికను సిద్ధము చేయండి

ఎన్ని ఉండినను సరే, చదవవలసిన పాఠములుగా ఉండినను సరే నిర్దేశించిన సమయములో చదువవలెనని ప్రణాళికను వేసి చేసేటప్పుడు, అందులో విజయమును పొందుకొనుటకు అవుతుంది.







## శ్రద్ధ

ఒక పనిని ప్రారంభించినట్లయితే ఆ పనిని ముగించి వేసి తదుపరి పనికి వెళ్లవలెను. మధ్య మధ్యలో అనవసరమైన పనులలో శ్రద్ధ చూపకుండ చేసే పనిలో శ్రద్ధవహించండి.

## జాబితాను సిద్ధంచేయండి

ఎందుకు (ఉద్యోగము, చదువు) మొదటగా ప్రాముఖ్యతనివ్వవలెను, దానిని జాబితను సిద్ధము చేసి, ఆ యా సమయములలో పే ముగించుటకు నిర్ణయించుకొనండి.





## వ్యాయామం

ప్రతిరోజు వ్యాయమము చేయుటతో ప్రతిరోజు 6 నుండి 7 వరకు సమయము నిద్రవలన పూర్తిగా అన్నిపనులలోను పాలుపంచుకొనవచ్చును.

## ఆటంకపరచకండి

మిక్కిలి ముఖ్యమైన పనిలో పాలుపంచుకొనేటపుడు, చరవాణిని Switch off చేయండి. ముందుగా స్నేహితుల వద్ద do not disturb (ఆటంకపరచకండి) అని సందేశం పంపండి.





## సక్రమముగా చేయుట

మనము పనిచేసే బల్ల, కంప్యూటర్, ఎప్పటికప్పుడు ఉపయోగించే ఫైల్స్ సర్ది ఉంచుకొనుట అవసరం. ఇది మనము ఉద్యోగమును త్వరగా ముగించుటతోపాటు, సరైన సమయములో చేసి ముగించుటకు సహాయకరముగా ఉంటుంది.

## లేదు అని చెప్పండి

మీ సమయములో ఏది అవసరము ఏది సమయమును వృధా చేయుచున్నది అని మీకు తెలిసినట్లయితే అందుకు No చెప్పుటకు సంసయించవద్దు.

